www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
13 జూలై 2023
సంపుటి:1 సంచిక:263

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

## ఏం చేయాలో.. ఎలా గెలవాలో తెలుసు

మంత్రివర్గ సమావేశం తరువాత జగన్ చిట్ చాట్ గా మాట్లాడిన మాటలు ఆఫ్ ది రికార్డ్ గా ప్రచారంలోకి వస్తున్నాయి. ముందస్తు ఎన్నికలు అంటూ బయట జరుగుతున్న ప్రచారం మీద జగన్ వద్ద మంత్రులు ప్రస్తావించినపుడు అవేమీ పట్టించుకోవద్దని జగన్ క్లారిటీ ఇచ్చారని అంటున్నారు. అంతే కాదు ముందస్తు ఎన్నికలు అన్నవి విపక్షాల ట్రాప్ మాత్రమే అని జగన్ చెప్పినట్లుగా తెలుస్తోంది.



2 లో



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం

**హైదరాబాద్-విశాల భారతి:** రాహుల్ గాంధీ ఎంపీ అనర్హత వేటుపై బుధవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు సత్యాగ్రహ మౌన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ విధానాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే కాంగ్రెస్ పవర్ లోకి రావాలన్నారు. చిన్న తప్పుకు రెండు సంవత్సరాల శిక్ష వేయడం దారుణమన్నారు. రాహుల్‌పై జరుగుతున్న పరిణామాల వెనక మోడీ, షాలు ఉన్నారన్నారు. రాహుల్‌కు మద్దతుగా దేశ వ్యాప్తంగా సత్యాగ్రహ మౌన దీక్షలు జరిగాయన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మోడీ వాట్సప్ యూనివర్శిటీ రాహుల్ పైన అసమర్థుడు అనే ముద్ర వేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అదానీకి, మోడీకి సంబంధం ఏమిటో చెప్పడానికి ప్రధాని భయపడుతున్నాడన్నారు. అందుకే రాహుల్‌పై కక్ష సాధింపు చర్యలు చేపడుతోందన్నారు. ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛా, సమానత్వాలు కలిగించింది కాంగ్రెస్పార్టీ అని పేర్కొన్నారు. సూరత్ కోర్ట్ జడ్జిమెంట్ తరువాత హైకోర్టుకు వెళ్ళామని, కానీ 66 రోజులు పెండింగ్‌లో పెట్టిందన్నారు. కోర్టులపైన కాంగ్రెస్ పార్టీకి నమ్మకం ఉన్నదని న్యాయం చేయాలని కోరారు. తెలంగాణలో సైతం అనేక మందిపై రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ నక్షల్స్వరుతో కేసులు పెడుతుందన్నారు. ఇక రూ.10,130 కోట్లు బీజేపికి ఎలక్టోరల్ బాండ్ల మీద నిధులు రాగా, రూ. 350 కోట్లు బీఆర్ఎస్‌కు వచ్చాయని మధుయాష్కీ ఆరోపించారు. ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ వ్యాప్తంగా తిరిగి ప్రజలను ఐక్యం చేస్తుంటే.. బీజేపీ ప్రభుత్వం బెంబేలు ఎత్తుతుందన్నారు. రాహుల్ గాంధీ విషయంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపులకు

..మిగతా 2 లో

## నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్

**హైదరాబాద్-విశాల భారతి:** రాష్ట్రంలోని రైతులకు పేరుకే 24 గంటల విద్యుత్ ఇస్తున్నారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గంట కూడా సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఏ సబ్‌స్టేషన్ వద్దకైనా వెళ్దామని.. నిరంతరాయంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన రాష్ట్రంలో ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని ఆరోపించారు. మూడు గంటలు కావాలా? లేక మూడు పంటలు కావాలా? అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి మండిపడ్డారు. కావాలని సత్యగ్రహ దీక్షను భగ్నం చేయడానికి భారాస చేస్తున్న కుట్ర అని ఆరోపించారు.



## భగ్గుమన్న బిఆర్ఎస్

### వరుసగా రెండోరోజూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

- పలుచోట్ల రేవంత్ దిష్టిబొమ్మలు దగ్ధం
- విద్యుత్ సౌధ వద్ద ధర్నాలో పాల్గొన్న కవిత
- రైతులంటే కాంగ్రెస్‌కు కడుపు మంట అని విమర్శలు



**హైదరాబాద్-విశాల భారతి:** వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. బీఆర్ఎస్ సర్కార్ ఇస్తున్న ఉచిత కరెంట్‌కు ఉరి వేస్తారా? అంటూ మండిపడ్డారు. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు ఆందోళనలు చేపట్టారు. ఊరూరా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేశారు. రేవంత్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ విద్యుత్ సౌధ వద్ద నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన నిరసనల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. రైతులంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్‌పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే విద్యుత్ సౌధ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి

..మిగతా 2 లో



## ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సదస్సుకు కిషన్ రెడ్డి

- యూఎన్ఓ వేదికగా ప్రసంగించే అవకాశం
- తిరిగి ఈనెల 18న రాక

**విశాలభారతి తెలంగాణ బ్యూరో:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గురువారం అమెరికాకు వెళ్లనున్నారు. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ 'హైలెవల్ పొలిటికల్ ఫోరమ్' సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న ఆయన అమెరికాకు పయనం కానున్నారు. ప్రపంచ పర్యాటకరంగ అభివృద్ధిపై ప్రసంగించేందుకు కిషన్ రెడ్డిని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ న్యూయార్క్‌కు రావాలని ఆహ్వానించింది. ఇప్పటివరకు ఈ అవకాశం లభించిన తొలి భారత పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కావడం గమనార్హం. ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజా ప్రతినిధులు, అంతర్జాతీయ ప్రముఖ పారిశ్రామికవేత్తలనుద్దేశించి

..మిగతా 2 లో



### తెలుగు మీడియా రంగంలో బిగ్ టీవీ సంచలనం..

## AI యాంకర్ గా మాయా

### రెండు నెలల కష్టమే మాయ.. యాంకర్ల ఉద్యోగాలకు ముప్పు లేదు

**హైదరాబాద్-విశాల భారతి :** రోజురోజుకూ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతుంది. సాంకేతికంగా ప్రపంచ వ్యాప్తంగా ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు వస్తున్నాయి. అందులో అద్భుతమైనది.. భయపెడుతున్నది కృత్రిమ మేధ. టెలివిజన్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంచలనాలు సృష్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత అటు ఐటి రంగంతో పాటు మీడియా రంగంలోనే సమూల మార్పులు రాబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ మీడియా ఛానల్ ఏఐ యాంకర్‌తో వార్తలు చదివించి మీడియా రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బిగ్ టీవీ అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలోనూ వేగంగా దూసుకుపోతోంది.

**తెలుగులోనూ ఏఐ యాంకర్ వచ్చేసింది.**

దక్షిణ భారత దేశంలో వార్తలు చదివేందుకు ఏఐ న్యూస్ యాంకర్ మాయను

..మిగతా 2 లో



## యమునా నది ఉగ్రరూపం..

### ప్రమాదకర స్థాయికి నీటి మట్టం

2 లో


## యూపీఐ డైలీ లిమిట్ రూ. లక్ష మాత్రమే..

### ట్రాన్సాక్షన్లకు కూడా పరిమితులు .. త్వరలో కేంద్రం కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ -విశాలభారతి:** ప్రస్తుతం ఎక్కడ చూసినా డిజిటల్ చెల్లింపులే కనిపిస్తున్నాయి. డిజిటల్ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా ప్రభుత్వం కూడా యూపీఐ పేమెంట్‌స్‌ను ప్రోత్సహిస్తుంది. దేశంలో దాదాపు ప్రతిచోటా యూపీఐ పేమెంట్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ యూపీఐ పేమెంట్‌స్‌కు కూడా కొన్ని లిమిట్స్ ఉన్నాయి. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం.. ఒక యూజర్ రోజులో యూపీఐ ద్వారా లక్ష రూపాయల వరకు మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేసే వీలుంది. 24 గంటల్లో రూ.లక్ష కంటే ఎక్కువ యూపీఐ పేమెంట్‌ను బ్యాంకులు కూడా అనుమతించవు. ఇకపోతే గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం,

UNIFIED PAYMENTS INTERFACE

..మిగతా 2 లో



## ఇక్కడ కొని.. అక్కడ అమ్ముదాం

### టమాటాలపై కేంద్రం భలే ప్లాన్!

**వెబ్ డెస్క్ విశాల భారతి:** సెంచరీతో మొదలైన టమాటా ధరల పరుగు.. ఇంకా ఆగడం లేదు. ఎప్పుడో నెల కిందట.. వారం, పదిరోజుల్లో ధరలు నియంత్రణలోకి వస్తాయని అంతా అనుకున్నారు. సరిగ్గా అదే సమయంలో భారీ వర్షాలు పెద్ద దెబ్బే వేశాయి. దీంతో

..మిగతా 2 లో



## తెలంగాణలో మరో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్-విశాల భారతి:.** రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మరికొన్ని ప్రాంతాల్లో బుధ, గురువారం భారీ వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. ఆదిలాబాద్, కుమురం భీం అసిఫాబాద్,

..మిగతా 2 లో

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే

# ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి

పాల్పడ్డ ప్రజలు ఊరుకోరన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నాయకత్వం రోజు రోజుకు బలపడుతున్న తరుణంలో బీజేపీ ఒక కుట్ర పూరితంగా ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసి, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నాయకులు కోదండరెడ్డి, సునీతా రావ్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏపీ నాయకులు శైలజ నాథ్, ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ

# సదస్సుకు కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కిషన్ రెడ్డి ప్రసంగించనున్నారు. భారతదేశం జీ20 సమావేశాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో.. కేంద్ర పర్యాటక మంత్రిగా, 'జీ20 దేశాల టూరిజం చైర్' హోదాలో కిషన్ రెడ్డి ఈ అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇటీవలే గోవాలో జరిగిన జీ20 దేశాల పర్యాటక మంత్రులు, 9 ప్రత్యేక ఆహ్వానిత దేశాల మంత్రుల సమావేశాలు విజయవంతంగా ఆయన పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో 'పర్యాటక రంగంలో సుస్థిరాభివృద్ధి లక్షాలను చేరుకోవడం, అత్యవసర కార్యాచరణ కోసం ప్రపంచ దేశాలను, వివిధ భాగస్వామ్య పక్షాలను (వ్యాపార సంస్థలు) ఏకం చేయాల్సిన ఆవశ్యకత' అనే థీమ్ పేరిట ఈనెల 13, 14 తేదీల్లో సమావేశం జరగనుంది. కరోన అనంతర పరిస్థితుల్లో పర్యాటక రంగ అభివృద్ధి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ఉద్దేశించిన 2030 అజెండా అన్ని స్థాయిల్లో అమలుపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం నిర్వహించనున్నా సమావేశంలో ప్రపంచ టూరిజంపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి హోదాలో కిషన్ రెడ్డి దాదాపు 15 నిమిషాలు పాటు యూఎన్ఓలో ప్రసంగించనున్నారు. ఇది తనకు దక్కిన అరుదైన అవకాశంగా కిషన్ రెడ్డి భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆయన తిరిగి ఈనెల 18వ తేదీన భారత్ కు చేరుకోనున్నారు. దాదాపు వారంరోజుల పాటు ఆయన అమెరికాలో ఉండనున్నారు.

## యూపీఐ డైలీ లిమిట్

# రూ. లక్ష మాత్రమే..

మొదటిపేజీ తరువాయి

అమెజాన్ పే లాంటి యాప్స్‌కు సెపరేట్ గా రోజువారీ ట్రాన్సాక్షన్ లిమిట్స్ ఉన్నాయి. అమెజాన్ పే యాప్ ద్వారా రోజులో రూ.లక్ష వరకు పేమెంట్స్ చేయొచ్చు. అలాగే రోజుకి 20 ట్రాన్సాక్షన్‌ల వరకూ చేసుకునే వీలుంది. గూగుల్ పే యాప్ ద్వారా రోజులో రూ.లక్ష వరకూ పంపుకోవచ్చు. అలాగే ఒక రోజులో 10 ట్రాన్సాక్షన్‌ల వరకూ చేసుకోవచ్చు. ఫోన్‌పే యాప్ కూడా రోజులో రూ.లక్షకు మించి పేమెంట్‌స్‌ను అనుమతించదు. అయితే ఇందులో డైలీ ట్రాన్సాక్షన్ల లిమిట్ లేదు. రూ.లక్ష విలువ దాటకుండా రోజులో ఎన్ని ట్రాన్సాక్షన్స్ అయినా చేసుకోవచ్చు. పేటీఎం యూపీఐ విషయానికొస్తే.. రోజుకు రూ.లక్ష వరకూ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్‌ల విషయంలో లిమిట్ లేదు. రూ. లక్ష దాటకుండా రోజులో ఎన్ని ట్రాన్సాక్షన్లు అయినా చేసుకోవచ్చు.



# యమునా నది ఉగ్రరూపం..

**న్యూఢిల్లీవిశాల భారతి:** దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాల ధాటికి దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ఉగ్రరూపం దాల్చింది. 45 ఏళ్ల క్రితం నాటి రికార్డును దాటి.. చరిత్రలో తొలిసారి నది నీటిమట్టం ఆల్‌టైం గరిష్ఠానికి చేరింది. కేంద్ర జల కమిషన్ సమాచారం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఢిల్లీ పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం 207.55 మీటర్లకు పెరిగింది. దీంతో ఢిల్లీలోని అనేక కాలనీల్లో వరద నీరు ముంచెత్తింది. ఇళ్లు, మార్కెట్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నది నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా దేశ రాజధానిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఢిల్లీ పోలీసులు 144 సెక్షన్ విధించారు. నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సమూహంగా ఉండొద్దని పేర్కొంది. అలాగే ప్రజలు విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని కోరింది. 1978లో యమునా నది నీటి మట్టం 207.49 మీటర్లకు చేరడం వల్ల ఢిల్లీలో భీకర వరదలు సంభవించాయి. ఇప్పుడు ఆ రికార్డును కూడా దాటడం వల్ల అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే తీర ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. ఢిల్లీ సర్కార్ యమునా నది పరివాహక ప్రాంతాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. వారి కోసం శిబిరాలు ఏర్పాటు చేసి, ఆహారం, తాగునీరు అందించింది. యమునా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండడం వల్ల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ .. కేంద్రం జోక్యాన్ని కోరారు. యమునా నది నీటి మట్టం స్థాయిలు మున్ముందు పెరగకుండా చూడాలని ట్విట్టర్‌లో ఆయన విజ్ఞప్తి చేశారు.

# భగ్గుమన్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. రోడ్డుపై బైఠాయించి ఆమె నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పేదాకా గ్రామాల్లో తిరగనీయొద్దని పిలుపునిచ్చారు. 60 ఏండ్ల పాటు కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత రైతు సంక్షేమ విధానాలతో దేశానికే ఆదర్శంగా మారామని తెలిపారు. ' దేశంలో రైతుబంధు ఎక్కడా లేదు ?కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధును నకల్ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయం పండగ అవ్వాలంటే నీళ్లు, మంచి విత్తనాలు ఎరువులు ఉండాలి. పంట కొనే ప్రభుత్వాలు ఉండాలి. అన్నింటికీ మించి నాణ్యమైన విద్యుత్ ఉండాలి. తెలంగాణలో 27.5 లక్షల మంది రైతులు బోరుబావుల మీదనే ఆధారపడ్డారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి మట్టం పెంచుకున్నాం కాబట్టి బోర్లన్నీ నిండుగా నీళ్లు పోస్తున్నాయి. ఆ బోర్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. కాబట్టి ఎప్పుడంటే అప్పుడు రైతులు బటన్ నొక్కి నీళ్లు పారిస్తున్నారు.' అని పేర్కొన్నారు. ఆ మధ్య రాహుల్ గాంధీ వచ్చినప్పుడు రైతు డిక్లరేషన్ అని చేసి వెళ్లారని.. కానీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్పిన విధానాలు చూస్తుంటే కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్ అని తెలుస్తోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎందుకని రేవంత్ రెడ్డి అంటడు? పరిశ్రమలకు ఇవ్వొద్దనే ధైర్యం ఉందా అని కవిత ప్రశ్నించారు. పరిశ్రమలు, వ్యాపారవేత్తలకు కరెంట్ వద్దని మాట్లాడే దమ్ముందా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లో రేవంత్‌రెడ్డి ఉన్నారని.. ఆ రెండు పార్టీలు కూడా రైతులకు సరైన విద్యుత్ ఇవ్వలేదని గుర్తుచేశారు. వాళ్ల పాలనలో కరెంట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకంత కండ్ల మంట అని మండిపడ్డారు. మూడు పూటల అన్నం పెట్టే రైతులకు మూడు గంటలే కరెంట్ ఇవ్వాలన్న రేవంత్ రెడ్డిని ఊరు పొలిమేర వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పేదాకా కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వద్దని సూచించారు.

## తెలుగు మీడియా రంగంలో బిగ్ టీవీ సంచలనం..

# AI యాంకర్ గా మాయా

మొదటిపేజీ తరువాయి

ప్రవేశ పెట్టిన బిగ్ టీవీ.. తెలుగు ప్రసార మాధ్యమాలలో కొత్త అధ్యాయానికి తెరతీసింది. తొలిసారి బిగ్ టీవీ తెరపై కనిపించిన ఏఐ న్యూస్ యాంకర్ పేరు మాయ. తనను తాను పరిచయం చేసుకుంది. అంతే కాదు దీన్నొక చారిత్రక ఘట్టంగా అభివర్ణించింది. బిగ్ టీవీ తెలుగు న్యూస్ అప్డేట్‌స్‌ను భవిష్యత్తులోనూ అందించనున్నందుకు గర్వకారణంగా ఉందని తెలిపింది. అలాగే తెలుగులోనే కాకుండా హిందీ, ఇంగ్లిష్ భాషలలోనూ తాను న్యూస్ చదవగలనని చెప్పడం మరో విశేషం. ఇక తెలుగు తెరపై మాయ లాంటి న్యూస్ యాంకర్లను ప్రవేశపెట్టడం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇండస్ట్రీలో శరవేగంగా జరుగుతున్న సాంకేతిక విప్లవానికి ప్రతీకగా చెప్పవచ్చు. దీన్ని అతి త్వరగా బిగ్ టీవీ తెలుగు అందుకుందని సంస్థ యాజమాన్యం తెలిపింది. మిగతా ఛానెల్స్ అన్నీ ఏఐ ప్లాట్ ఫామ్‌కు సంబంధించి ఇంకా ప్రయోగ దశల్లోనే ఉండగా.. బిగ్ టీవీ మాత్రం దాన్ని నిజం చేసి ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలకు చూపించింది అని తెలిపారు. ఈ మాయ అచ్చం నిజమైన యాంకర్ లాగానే వార్తలు చదువుతూ అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. మామూలు న్యూస్ యాంకర్లకు పోటీగా.. చాలా అద్భుతంగా వార్తలు చదివి వినిపిస్తోంది. ఈ ఏఐ యాంకర్ మాయను తెలుగులో స్పష్టంగా వార్తలు చదివేలా ప్రత్యేకంగా ప్రోగ్రామ్ చేసినట్లు బిగ్ టీవీ నిర్వాహకులు తెలిపారు.

**రెండు నెలల కష్టమే ఈ మాయ: అజయ్ రెడ్డి**

అయితే ఈ మాయను సృష్టించడం వెనక ఎంతో మంది కృషి ఉండగా.. వారందరినీ లీడ్ చేసి ఒక అందమైన రూపాన్ని తెలుగులో ఏ మీడియాకు సాధ్యం కాని విధంగా.. ఈ కార్యక్రమాన్ని నెరవేర్చడం వెనక బిగ్ టీవీ యాజమాన్యంతోపాటు ఒక వ్యక్తి పాత్ర అత్యంత కీలకంగా ఉంది. ఆయన కష్టం, ఆయన ఆలోచనలోంచి వచ్చినదే ఈ మాయ. ఆయనే.. అజయ్ రెడ్డి. ఏదైనా కొత్తగా చేస్తే బాగుంటుంది అనే ఆలోచనతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడి దాని ద్వారా ఏఐ యాంకర్‌ను సృష్టించాలనుకున్నట్లు అజయ్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. కాగా ఈ ప్రాసెస్ అంతా రెండు నెలల కిందే స్టార్ట్ చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఎన్నో మోడల్స్, ఎన్నో ఫేస్‌లను చూసి.. వాటిని దాటుకుంటూ ఫైనల్గా ఈ మాయ అనే పేరు గల అమ్మాయి ఫేస్ అట్రాక్టివ్‌గా ఉండటంతో ఫైనల్ చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం దీనిపట్ల ఆయన చాలా ఆనందంగా ఫీల్ అవుతున్నట్లు చెప్పుకొచ్చారు.

**యాంకర్ ఉద్యోగాలకు ఏమైనా ముప్ప ఉందా?**

ఏఐ సాంకేతికపై మీడియా రంగంలో చర్చకు దారితీస్తుంది. ఏఐ యాంకర్ ప్రయోగం విజయవంతం అయితే టీవీ రంగంలో చాలా మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి ఉంటుందని పలువురు అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగంతో ఇబ్బంది పడుతుంటే ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో మరింత నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టెలివిజన్ రంగంలో పని చేస్తున్న యాంకర్లపై ఎక్కువ ప్రభావం ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే దీనిపై మాట్లాడిన అజయ్.. వారి ఉద్యోగాలకు ఎటువంటి ముప్పు ఉండదని అన్నారు. రోజు రోజుకూ కొత్త కొత్త టెక్నాలజీలు వస్తుంటాయని.. వాటిని మనకు అనుకూలంగా చేసుకుని కొత్త వర్క్ నేర్చుకుంటే ఏ పనినైనా ఈజీగా చేయొచ్చని అన్నారు. కొత్త టెక్నీలజీలు వచ్చినపుడు.. కొత్త ఆపర్చునిటీలు వస్తాయని.. వాటిని అందుకుంటే అంతా సులభంగానే ఉంటుందని చెప్పారు.

**ఈ విజయానికి వెన్నెముక.. చైర్మన్ విజయకాంత్ రెడ్డి**

ఈ సంచలన విజయం వెనక బిగ్ టీవీ చైర్మన్ విజయకాంత్ రెడ్డి పాత్ర చాలా అమోఘనీయమని అజయ్ రెడ్డి అన్నారు. దీనికోసం ఎంతగానో కష్టపడి పని చేసినవారందరికి ఆయన వెనకుండి వెన్నెముకలా సపోర్ట్ చేశారని తెలిపారు. ఆయన సపోర్ట్ తోనే ఇంతటి విజయం సాధ్యమైందని చెప్పారు. ఎంతటి కష్టం అయినా పర్లేదు మీ వెనక నేనున్నా అనే ధైర్యం ఆయన నింపారని చెప్పుకొచ్చారు.

# ఏం చేయాలో.. ఎలా గెలవాలో తెలుసు

- మీరు మీ పని చేసుకోండి
- ముందస్తు ప్రచారం నమ్మొద్దు
- సీఎం జగన్ కామెంట్స్

**ఏపి బ్యూరోవిశాలభారతి:** మంత్రివర్గ సమావేశం తరువాత జగన్ చిట్ చాట్ గా మాట్లాడిన మాటలు ఆఫ్ ది రికార్డ్ గా ప్రచారంలోకి వస్తున్నాయి. ముందస్తు ఎన్నికలు అంటూ బయట జరుగుతున్న ప్రచారం మీద జగన్ వద్ద మంత్రులు ప్రస్తావించినపుడు అవేమీ పట్టించుకోవద్దని జగన్ క్లారిటీ ఇచ్చారని అంటున్నారు. అంతే కాదు ముందస్తు ఎన్నికలు అన్నవి విపక్షాల ట్రాప్ మాత్రమే అని జగన్ చెప్పినట్లుగా తెలుస్తోంది.

ఆ ట్రాప్ లోకి చిక్కుకోవద్దని కూడా ఆయన సూచించినట్లుగా చెబుతున్నారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని జగన్ స్పష్టం చేశారని అంటున్నారు. ఎన్నికల ఏడాదిలో ప్రవేశించినందున ప్రతీ ఒక్కరూ తమ నియోజకవర్గాలతో పాటు జిల్లాలలో పార్టీని పటిష్టం చేయాలని జగన్ కోరినట్లుగా తెలుస్తోంది. మంత్రులు అంతా అలెర్ట్ గా ఉండాలని జగన్ సూచించారు అంటున్నారు. ఏపీలో ఎన్నికలు నిర్దిష్ట కాల వ్యవధిలోనే జరుగుతాయని దానికి తగినట్లుగా కార్యాచరణ ఉండాలని జగన్ పేర్కొన్నట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపడుతూ ఎన్నికలకు మంత్రులు అంతా సన్నద్ధం కావాలని జగన్ కోరారు. ఇక మీదట మంత్రులు అంతా ఎప్పటికపుడు నిత్యం ప్రజల్లో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఏపీలో ముందస్తు ఎన్నికలు అన్నవి ఉండవని జగన్ మంత్రుల సందేహాలను తీర్చారు. అదే సమయంలో పనిచేయాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమం బాగా అమలు అవుతోందని కితాబు ఇచ్చారు. అదే సమయంలో గడప గడపకు కార్యక్రమాన్ని కూడా కొనసాగించాలని జగన్ మంత్రులను కోరారు. తాను ఏమి చేయాలో అన్నీ చేస్తానని తనకు ఆయా విషయాలు వదిలిపెట్టి మంత్రులు అంతా ఎన్నికలకు సిద్ధం కావాలని ఆ దిశగా అడుగులు వేయాలని జగన్ కోరారు. మంత్రులు పదే పదే ముందస్తు ఎన్నికల విషయంలో డౌట్లని ప్రశ్నించినపుడు జగన్ షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు



అని చెప్పుకొచ్చారు. అలాగే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. దాంతో ముందస్తు ఉందా లేదా అన్న క్లారిటీ అయితే మంత్రులకు రావడంలేదు అని అంటున్నారు.

## తెలంగాణలో మరో మూడ్రోజులు

# భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఆవర్తనం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ మీద నుంచి 3.1 కిలోమీటర్లు ఎత్తు వద్ద ఏర్పడిందని పేర్కొంది. దిగువ స్థాయిలోని గాలులు రాష్ట్రంలో పశ్చిమ దిశ వైపు వీస్తున్నాయని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తగా ఉండాలని.. బయటకి వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించింది. దూర ప్రయాణాలు చేసే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. ఇది ఇలా ఉండగా.. మంగళవారం రాత్రి హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొద్దిసేపు కురిసిన వానకు రహదారులన్నీ జలమయమయ్యాయి.



# ఇక్కడ కొని.. అక్కడ అమ్ముదాం

మొదటిపేజీ తరువాయి

టమాటాతో పాటు ఇతర కూరగాయల రవాణా నిలిచిపోయి.. ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ సమయంలో ప్రత్యామ్నాయాల వైపు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టమాటా ధర నియంత్రణలో భాగంగా కేంద్రం కొత్త ఆలోచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టమాటాలను సేకరించి.. అధిక ధరలు ఉన్న ప్రాంతాల్లో తక్కువ ధరకే విక్రయించాలని నిర్ణయించింది. ఢిల్లీఎన్‌సీఆర్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, బంగాల్‌లోని వేర్వేరు నగరాల్లో ప్రజలకు జులై 14 నుంచే రాయితీ ధరకు టమాటాలు అందేలా చూడనుంది. ఢిల్లీతోపాటు పట్నా, వారణాసి, కాన్పుర్, కోల్‌కతా నగరాల్లో టమాటాలను తక్కువ ధరకు విక్రయిస్తామని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రధాన వినియోగ కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు గాను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టమాటాలను సేకరించాలని కేంద్ర సహకార సహకార సంస్థలైన నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, నేషనల్ కోఆపరేటివ్ కన్జుమర్స్ ఫెడరేషన్‌ను ఆదేశించినట్లు చెప్పారు.

**'త్వరలోనే టమాటా ధర తగ్గే అవకాశం'**

"గుజరాత్, మధ్యప్రదేశ్‌తోపాటు మరికొన్ని రాష్ట్రాలకు ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి టమాటాలు సరఫరా అవుతున్నాయి. ఏపీలోని మదనపల్లె నుంచి సరైన పరిమాణంలోనే వస్తున్నాయి. ఢిల్లీకి హిమాచల్‌తోపాటు కర్ణాటక నుంచి అధికంగా వస్తాయి. మహారాష్ట్రలోని నారాయణ్‌గావ్, ఔరంగాబాద్‌తోపాటు మధ్యప్రదేశ్ నుంచి త్వరలోనే అదనపు పంట రానుంది. దీంతో త్వరలోనే టమాటా ధర దిగివచ్చే అవకాశం ఉంది" అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అంచనా వేసింది.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**చర్ల -విశాల భారతి:**

రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీసీసీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మరియు భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని లక్ష్మీనారాయణ గారి ఆదేశానుసారం చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో చర్ల అంబేద్కర్ సెంటర్ వద్ద రైతులు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో మార్మోగింది. ఈకార్యక్రమంలో చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కోసరాజు రాజాబాబు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, ఉపాధ్యక్షులు పోలిన లంక రాజు, అయినవోలు పవన్ కుమార్, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, కార్మిక సంఘం నాయకులు ఇర్పప వసంత్, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, యూత్ అధ్యక్షుడు కాకి



అనిల్, కార్యదర్శి నెర్రబోయిన చంద్రశేఖర్, ఎంపీటీసీ శోభారాణి, సర్పంచ్లు కోరం నాగేంద్ర, పోడియం మురళి, ముప్పిడి లక్ష్మి, తెగడ ఉప సర్పంచ్ శ్యామల శివ, కేశవపురం ఉపసర్పంచ్ గోసుల మురళి, మాజీ సర్పంచ్ తూర్రం రవి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, పోట్రు బ్రహ్మానందరెడ్డి, సీతాపతి రాజు, గొర్ల రాజబాబు, తోటమల్ల రవి, ఏనుటి జనార్ధన్, ముప్పిడి సోమరాజు, రామగిరి అరుణ్, కొంభతిన రాము, సిద్ది రాజశేఖర్, తడికల బుల్లెబ్బాయి, రావుల కిషోర్, అంబోజి సతీష్, కొంగూరి సోమరాజు, తడికల చంద్రశేఖర్, సిద్ది కిరణ్, మేడి నరసింహారావు, సిద్ది సంతోష్, తోటమల్ల సందిప్, రావుల సతీష్, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## పేద ప్రజలకు అల్పాహారం అందజేయడం అభినందనీయం

- ప్రభుత్వ ఆసుపత్రిలో 11వ రోజు రోగులు, రోగుల బంధువులకు అల్పాహార వితరణ
- జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో 365 రోజులపాటు అల్పాహార కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి సుధాకర్ విజియన్ క్లబ్ అధ్యక్షురాలు సోమా పద్మ, సోమ రత్నకుమారి

**సూర్యాపేట విశాలభారతి:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు,రోగుల బంధువులకు 365 రోజులపాటు అల్పాహారం అందజేయడం అభినందనీయమని వాసవి సుధాకర్ విజియన్ క్లబ్ అధ్యక్షురాలు సోమ పద్మ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సోమ మురళిమోహన్ రత్నకుమారి ల కుమార్తె భవిరిశెట్టి సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వైద్యం నిమిత్తం వస్తుంటారని వారి ఆకలి తీర్చుటకు అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు. అన్ని దానముల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గండూరి కృపాకర్ అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమం లో సోమా రత్నకుమారి ,పైడిమరి కేశవులు ,వరుణ్ సాయి, లక్ష్మణ్, నాగరాజు, సతీష్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

- బిఆర్ఎస్ కొత్తగూడెం టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి

**భద్రాద్రికొత్తగూడెం విశాల భారతి:** ఉచిత కరెంట్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సరికావు అని కొత్తగూడెం బీఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పోతురాజు రవి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయనీ, విద్యుత్ మూడు గంటలు చాలన్న రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ రేపు తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చిందనీ ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని దింతో రైతులపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ లేనట్టు స్పష్టం అయిందని విమర్శించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహనానికి తమ అధినేత కేటీఆర్ పిలుపునిచ్చారనీ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. మరోసారి రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందన్నారు. దీన్ని తెలంగాణ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జక్కం సందీప్, సునీల్, షారుఖ్, మధు, అశోక్, సుమంత్, రవి, అఖిల్, శివ, పవన్, సాయి, హరీష్, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులను మోసం చేస్తున్న కెసిఆర్

**పాలకుర్తి- విశాలభారతి:**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ గాంధీ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బైకు ర్యాలీగా వెళ్లి పాలకుర్తి మండల సబ్ స్టేషన్ ముందు ధర్నానిరసన చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ నాయకులు ట్రోల్ చేయడం సబబు కాదన్నారు.దేశంలోనే మొదటిసారిగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ ఇచ్చి మాట నిలుపుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తమ 9 ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వాటికి వ్యతిరేకంగా పోరాడిన నాయకులను కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికిన మాదిరిగా పింకీ నాయకులు పిల్లి గంతులు వేస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. దమ్మూంటే ఉచిత విద్యుత్ అంశంపై రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలపై చర్చకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్,సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల అదినారాయణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లేవుడ్యా భాస్కర్ నాయక్,బీసీ సెల్ అధ్యక్షులు భైకాని ఐలేష్ యాదవ్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరించారు

- ఇబ్రహీంపట్నం విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం
- ఉచిత విద్యుత్ నినాదం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- రైతు డిక్లరేషన్ కి కట్టుబడి ఉన్నాం. మల్ రెడ్డి రంగారెడ్డి.

**ఇబ్రహీంపట్నం విశాలభారతి :** ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరించినందుకు నిరసనగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి సబ్ స్టేషన్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. ఉచిత విద్యుత్ విషయంలో అమెరికాలో రేవంత్ రెడ్డి నిర్వహించిన ఎన్నారైల సమావేశంలో మాట్లాడిన మాటలను కల్వకుంట్ల తారక రామారావు వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అట్టి మాటలను రైతులు వినే పరిస్థితి లేదని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యుత్ కొనుగోళ్ళ విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి తెలియజేస్తే ,కేటీఆర్ ఉచిత విద్యుత్ ఇవ్వరని గోబేల్స్ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు.రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.. వచ్చే ఎన్నికల్లో BRS పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని..అందుకే ఇలాంటి తప్పు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా..రైతు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా.. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,వచ్చాక వరంగల్ రైతు డిక్లరేషన్ ను అమలు చేస్తామని చెప్పారు..ఇంకోసారి రేవంత్ రెడ్డి పై అవాకులు చివాకులు మాట్లాడితే తరిమి కొడతామని తెలియజేశారు.ఉచిత విద్యుత్ పేరుతో అవినీతి కొనుగోళ్లకు పాల్పడుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని బహిష్కరించాలిని చిలుక మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఉచిత విద్యుత్ ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్ ,బింగి దేవదాస్ గౌడ్, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు,మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి,ఆకుల ఆనంద్ కుమార్. కొత్తపల్లి జైపాల్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు మంకాల దాసు,కొంద్రు ప్రవీణ్ కుమార్ ,పాండురంగారెడ్డి,ఫిరోజ్ ,బోసుపల్లి విరేష్ కుమార్,గుత్తా రాజశేఖర్ రెడ్డి,పెద్ది గారి శ్రీకాంత్ ,.సబ్బురు పాండు ,నాతి ప్రదీప్ గౌడ్,ఎర్పుల రాజు,మజ్జిగ లక్ష్మారెడ్డి.NSUI నియోజకవర్గ ఇన్చార్జి నందకుమార్,సాయి తేజ,కిరణ్,సురేష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

- బీఆర్ఎస్ పార్టీ గులాబీ సైన్యం నాయకులకు పిలుపు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరువిశాలభారతి :** 0మణుగూరు మండలం లోని అశోక్ నగర్ గిరిజన భవన్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ స్థాయి గులాబి యువ సైన్యం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో బీ ఆర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంలో చక్రం తిప్పడం ఖాయమన్నారు.భవిష్యత్ రాజకీయాలలో యువత పాత్ర పోషించాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వివిధ రంగాలలో ఉన్న యువత ఒకే తాటి పైకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పట్టుదలతో పని చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయి అన్నారు.పార్టీ విజయం కోసం పనిచేయాలని రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించి దేశంలో ఏ రాష్ట్రంలోని ఇలాంటి అభివృద్ధి జరగలేదు.ఎన్నికల సమయంలో కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలి.పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు.

# లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకోవాలి






- వందేళ్లైన ఆయన జ్ఞాపకాలు మర్చిపోలేం
- లక్ష్మారెడ్డి 12వ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ విశాలభారతి:** కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమరజీవి కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా బుధవారం స్థానిక కె ఎల్ ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెంపాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదిని, లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తి గా ఒక్కపడు విద్యార్థి నాయకుడుగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించిన వ్యక్తని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. వందేళ్లైనా లక్ష్మారెడ్డి జ్ఞాపకాలు మర్చిపోలేనని తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ఎండీ పాషా, నాగయ్య, రవి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ కార్మికుల సమ్మెకు ఓజో ఫౌండేషన్ మద్దతు

**మఠం పల్లి విశాలభారతి :** మఠంపల్లి మండల మధ్యాహ్నం భోజనం పథకం మహిళ కార్మికుల సమ్మెకు ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘున్న మద్దతు నిలిచారు.మఠంపల్లి మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన పాఠశాలలలో మధ్యాహ్నం భోజనం పథకం మహిళా కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వాలని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్నం భోజన పథకం కొత్త మెనూ సవరించాలని మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పడాన్ని విరమించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని మహిళా కార్మికులంతా కలిసి సూర్యాపేట కలెక్టరేట్ కు వెళ్ళుటకు నిశ్చయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల ఆడబిడ్డలకు ఆపద్బాంధవుడై మహిళా కార్మికులకు మద్దతు తెలుపుతూ వారికి మఠంపల్లి ఓజో ఫౌండేషన్ ఇంచార్జ్ వల్లపుదాసు రామాంజిగౌడ్ వాహనమును ఏర్పాటు చేసి పంపించారు.

ఈ కార్యక్రమంలో రామాంజి గౌడ్ మాట్లాడుతూ మఠంపల్లి మండల ప్రజలందరికీ రఘున్న అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బ్యాగుల పంపిణీ.

క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి

**భద్రాచలం విశాలభారతి:** ప్రపంచ పేపర్ బ్యాగ్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్థానిక కొత్త మార్కెట్ వద్ద ఉచితంగా పేపర్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు బి వెంకటరెడ్డి ప్రోగ్రాం చైర్మన్ బోనాల సూర్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడటం వల్ల పర్యావరణానికి ప్రమాదంగా మారిందని తెలిపారు భూమిలో కరిగిపోవడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని ప్రజలు విధిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు ప్రజల్లో అవేర్నెస్ తీసుకురావడం కోసం 1852లో అమెరికాలో మొట్టమొదటిసారి పేపర్ ప్రింటింగ్ మిషన్ కనుక్కొన్నారు పేపర్ బ్యాగులు వాడటం మంచిదని ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం లయన్స్ క్లబ్ ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ జక్కం ప్రసాద్ కార్యదర్శి గుండు శరత్ ఉమా శంకర్ నాయుడు బెల్లంకొండ రాంబాబు ధనం బిల్లి పెల్లి రంగారెడ్డి దాట్ల శ్రీనివాసరాజు పి తిరుమల రావు గారు పద్మనాభం వాసు తదితరులు పాల్గొన్నారు



## తాపీ మేస్త్రి గట్టగల్ల రాజు కుంటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేత

**దేవరుప్పల- విశాలభారతి:**

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఆమె తాపీ మేస్త్రి గట్టగల్ల రాజు (43) గత వారం ఆకస్మిక మరణం పొందగా బుధవారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారవేత్త,బిఆర్ఎస్ మండల నాయకుడు ఏల.సోమసుందర్ గట్టగల్ల రాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,వైద్యాధికారి ఏల.అనిల్ కుమార్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి,మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జోగు సోమనర్సయ్య, లొడంగి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ చింత యాదగిరి,భాషిపాక అబ్బయ్య,జోగు ఐలుమల్లు, జోగు ఐలయ్య,ఉప్పుల పరుషరాములు, ఉప్పుల సోమయ్య, ఇస్తారి,రాజు కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**మణుగూరువిశాలభారతి:** మణుగూరు ఏరియా ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం డిసిహెచ్ఎస్ రవిబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎ ఫ్ టి యు జిల్లా నాయకులు ఎం డి గౌస్ మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో సెక్యూరిటీ, పేషంట్ కేర్, స్వీపర్స్ ,ఆయా,సూపర్వైజర్స్ గా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి గత సంవత్సరంలో బకాయి పడిన 10 నెలల వేతనాలను తక్షణమే వారికి చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా వైద్యాధికారిని కోరారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇంతవరకు చెల్లించకపోవడం వలన వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. కావున జిల్లా వైద్యాధికారులు తక్షణమే స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు( ఐఎఫ్టియు అనుబంధ) వెంకటేశ్వర్లు, తిరుమల రావు, కేదారి,సమ్మక్క,దుర్గ భవాని, మమత,నాగలక్ష్మి, జ్యోత్స్న , సరోజినీ,జానకి తదితరులు పాల్గొన్నారు.



## ఏడో రోజు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**నూతనకల్ - విశాలభారతి:** పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికుల ఏడో రోజు సమ్మెకు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు సామ నర్సిరెడ్డి, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ కాదు, ధర్నాల తెలంగాణగా మారిందని ఎద్దేవా చేశారు. మినిమం బేసిక్ 19,000 రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్ ఇవ్వాలని, ఆపరేటర్లు ఎలక్ట్రిషన్, డ్రైవర్లు, కారోబార్, బిల్లు కలెక్టర్లు కు 19,500 నిర్ణయించాలని అన్నారు. జీవో నెంబర్ 51 ను సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ ప్రమాదం, బీమా గ్రాట్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, పంచాయతీ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, కార్మికులు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవదిగా సమ్మెకు ఎల్లవేళలా మద్దతు తెలుపుతామని అన్నారు.



## ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగ సుధాకర్ రెడ్డి.

**నూతనకల్ విశాలభారతి:** సబ్ స్టేషన్ల ముట్టడి లో భాగంగా మండల కేంద్రంలోని కరెంటు సబ్స్టేషన్ ధర్నా చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకం అని, రైతులకు కేవలం 10 గంటలు లేదా 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ, రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారాన్ని రేవంత్ రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును ఎత్తు వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు 9 గంటల ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ నేనని, దేశవ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్లు ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 12 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గుర్తు చేశారు. రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా, దళిత బంధు అందరికీ ఇవ్వకుండా, ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల ఆర్థిక సాయం చేయకుండా, బీసీలకు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి ఆశపెట్టి ఇంతవరకు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి 3016 పంచకుండా, ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, తొనూకురి సైదులు, జటంగి గణేష్ యాదవ్, ఇమ్మిరెడ్డి మహేష్, ఉప్పుల శ్రీను, నకరేకంటి మధు, యాస సునీల్, బాణాల మల్లారెడ్డి, కుంటాల చంద్రారెడ్డి, గుగులోతు కృష్ణా, విరమల్ల బాను, యాస చంద్ర శేఖర్, మారగాని వెంకటేష్, గొడుగు మహేష్, కొత్తతండ శ్రీను, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరికంటి అశోక్, ఉప్పుల మురళి, వేణు, మణికుమార్, ప్రశాంత్, టిపిసిసి నూతనకల్ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## రైతులు రైతు భీమా ధరఖాస్తు చేసుకోవాలి

**చిట్యాలవిశాలభారతి:** రైతు బీమా దరఖాస్తు చేసుకోని రైతులు సంబంధించిన రైతు వేదికలలోని ఏఈఓ దగ్గర దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతు బీమా పథకానికి జూన్ 18 వరకు పాస్ బుక్ లు వచ్చి ఇప్పటివరకు రైతు భీమ దరఖాస్తు చేసుకోనివారు వెంటనే దరఖాస్తుచేసుకోవాలని చివరి తేదీ ఆగస్టు 5 వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డు లో ఏమైనా మార్పులు ఉన్నా, మీ నామినీని మార్చాలనుకున్న మీ క్లస్టర్ ఏఈఓను సంప్రదించాలని దరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యంగా దరఖాస్తుదారుడు 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని దరఖాస్తు చేసుకోవడానికి పాస్ బుక్, ఆధార్, నామినీ ఆధార్, జీరాక్స్ లని రైతు భీమా ఫారంతో జత చేసి పట్టాదారే స్వయంగా వచ్చి మీ క్లస్టర్ స్థాయిలో ఉన్న రైతు వేదికలోకి ఏఈఓ కి అందజేయాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.




## కార్మికుల వేతనాలు పెంచాలి

**తుర్కయంజాల్, విశాలభారతి :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు డి.కిషన్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, ఎన్ఎమ్అర్, ఫిక్సడ్ పే సిబ్బంది ని పర్మినెంట్ చేయాలన్నారు. 12వ పిఆర్సీ చైర్మన్ సిఫారసు చేసిన వేతనాలు వివిధ కేటగిరీల వారీగా కనీస వేతనాలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తుర్కయంజాల్ నుంచి మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ ఆధ్వర్యంలో చలో సీడీఎంఏ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.నగేష్ నాయకులు ఎన్.యాదగిరి, మేతరి నవీన్, మహేష్, రవి చందర్, శివ, మురళి, మహిపాల్, అమర్, రమేష్, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, జంగమ్మ, మంకమ్మ, భూలక్ష్మి, అరుణ, దీపిక, జ్యోతి, పుష్పమ్మ, స్వరూప, అనిత, పారిజాత, అండాలు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేటవిశాలభారతి:** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి జరిగిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలో రూ. 40 లక్షలు, మునిపంపుల గ్రామంలో 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి జరిగిందని గత పాలకులు గ్రామాల అభివృద్ధి పై నిర్లక్ష్యం వహించారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంటు పై వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు అని అన్నారు. 3గంటలు కరెంట్ ఇవ్వాలని రేవంత్ చేసిన వాక్యాలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులను గోస పెట్టాలని చూస్తున్నారన్నారు. రైతులను పొట్టన పెట్టుకోవాలనే నైజం నేడు బయట పడింది. రైతు బాగుపడితే బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. ఇదే కాంగ్రెస్ వస్తే గదే 3గంటల కరెంట్ ఇస్తారు. రైతు బంధు బంద్ కట్ చేస్తారు అన్నీ సంక్షేమ పథకాలు బంద్ అవుతాయని, బిజెపి వస్తే అంబానీ అదాని లకు దోచి పెడతారు. మోటార్ లకు మీటర్లు పెడ్తమంటే తెలంగాణ ప్రభుత్వం 30 వేళ కోట్లు ఇచ్చి రైతులకు అండగా నిలిచింది. భీమా ఇచ్చి రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో కూడా అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరమని కచ్చితంగా ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అంతకుముందు రామన్నపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో హరిత హరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, ఎంపిడిఓ గాదె జలంధర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి కార్యదర్శి పోషబోయిన మల్లేశం, స్థానిక సర్పంచులు నీల జయలక్ష్మీ దయాకర్, యాదాసు కవిత యాదయ్య, సర్పంచు లు ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, నర్సిరెడ్డి పిట్టె కృష్ణారెడ్డి చెరుకు సోమయ్య మెట్టు మహేందర్ రెడ్డి ఉప్పు ప్రకాష్ కోళ్ల స్వామి బందెల యాదయ్య, ఎంపీటీసీ లు వేమవరం సుధీర్ బాబు, గాదె పారిజాత, దోమల సతీష్, గోగుపద్మ ఏనుగు జయమ్మ బడుగు రమేష్ గోరిగే నరసింహ ఎండి అమీర్ నాయకులు బందెల రాములు అంతటి రమేష్ బదుల రమేష్ బత్తుల శంకరయ్య పున్న వెంకటేశం కూనూరు ముత్తయ్య బత్తుల వెంకన్న పోతరాజు సాయి పొడిచేడు కిషన్ రామిని రమేష్ ఎండి ఇనాయత్ జడ సంతోష్ బడుగు రఘు జాడ అమరేందర్ రెడ్డి ఆవుల శ్రీధర్ జెట్టి శివప్రసాద్ చిన్నపాక రమేష్ చెరుకు ఉపేందర్ శివరాత్రి కుమార్ గాదె శ్రీకాంత్ గర్దాస్ విక్రమ్ గుండాల రాంబాబు జడల శాంతి కుమార్ వీరస్వామి శంకరయ్య ఇంద్రారెడ్డి మామిళ్ల అశోక్ జానకి రాములు మామిళ్ళ కుమార్, అధికారులు, వివిధ పదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# రైతు సంక్షేమమే దేశానికి శ్రీ రామరక్ష

- అందుకే అన్నదాతకు ఆలంబనగా కేసిఆర్ సర్కారు
- వర్షంలో తడుస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలుచేసిన రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ విశాలభారతి:** రైతుల సంక్షేమమే దేశానికి శ్రీరామ రక్ష అని, రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం అంక్సాపూర్ వద్ద వరద కాలువ తూము నుండి ఊరచెరువు, ధర్మారెడ్డి చెరువు, బంజనికుంటలకు సాగు నీటిని అందించేందుకు రూ. 29.92 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్, మోర్తాడ్ మండలం దోన్కల్ వద్ద వరద కాలువ నుండి రాజులు కుంట, పెద్ద చెరువు, మాల కుంట చెరువులకు వరద కాలువ తూము ద్వారా నీరందించేందుకు రూ.33 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్, మెండోర నుండి వెల్కటూర్ స్కూల్ తండా రోడ్ (2.80 కోట్ల వ్యయం) శంకుస్థాపన, రూ,3.67 కోట్లతో ఎన్ హెచ్ 7 నుండి ఎన్ హెచ్ 16 వయా దోన్కల్, రేంజర్ల, సావేల్, కోడిచెర్ల, చాకిర్యాల బిటి రోడ్ పునరుద్ధరణ శంకుస్థాపన, చాకిర్యాల గ్రామంలో 1.15 కోట్లతో చాకిర్యాల నుండి దూద్ గాం వరకు బిటి రోడ్ నిర్మాణ అభివృద్ధి పనుల శంకుస్థాపన, దూద్ గాం గ్రామంలో 1.15 కోట్లతో దూదిగాం నుండి చాకిర్యాల వరకు బిటి రోడ్ నిర్మాణ అభివృద్ధి పనుల శంకుస్థాపన, దూద్ గాం గ్రామంలో 1.13 కోట్లతో దూద్ గాం నుండి కాకతీయ కెనాల్ బ్రిడ్జి వరకు బిటి రోడ్ నిర్మాణ అభివృద్ధి పనుల శంకుస్థాపన, దూద్ గాం గ్రామంలో 1.85 కోట్లతో ఎన్ హెచ్ 44 నుండి దూద్ గాం వరకు బిటి రోడ్ డబుల్ లైన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుకు అన్ని విధాలా అండగా నిలిచి 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చే కేసిఆర్ కావాలా... మూడు గంటలు ఇస్తామన్న కాంగ్రెస్ కావాలా... రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతామన్న బీజేపీ కావాలా రైతులే నిర్ణయం చేయాలని మంత్రి అన్నారు. 300 కిలోమీటర్ల దూరం నుండి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా ఎగువకు కాళేశ్వరం జలాలు రావడం ఎంతో అపురూప ఘట్టమని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతాంగానికి కాళేశ్వరం జలాలు అందించడంతో తన జన్మ సార్థకమైందని మంత్రి వేముల భావోద్వేగానికి లోనయ్యారు. దిగువ నుండి ఎగువకు వందల కిలోమీటర్ల దూరం నుండి నీళ్ళు ఎలా వస్తాయని అనేకమంది అనేకరకాలుగా అనుమానాలు వెలిబుచ్చారని అన్నారు. అయితే రైతుల ప్రయోజనాలే పరమావధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో పట్టుదలతో రివర్స్ పంపింగ్ పథకాన్ని పూర్తి చేయించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలతో కూడిన పాత రోజులే పునరావృతం అవుతాయని మంత్రి వేముల అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శమని అన్నారు. వ్యవసాయం గురించి, రైతుల ఇబ్బందుల గురించి కనీస అవగాహన లేని వారికి అవకాశం కల్పిస్తే నష్టపోయేది రైతులేనని మంత్రి అన్నారు. సాగు రంగానికి ఉతమందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కావాలా లేక కరెంటు కష్టాలు, సాగునీటి సమస్యలను పట్టించుకోని పార్టీలు కావాలా అన్నది రైతులు తేల్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. పది మందికి పట్టెడు అన్నం పెట్టే తెలంగాణ రైతులు వాస్తవాలను ఆలోచించి దేశమంతటికి ఆదర్శంగా నిలవాలని, రైతులంతా ఒకే పార్టీ గొడుగు కింద ఐకమత్యం చాటాలని హితవు పలికారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## కేజ్ కల్చర్ చేపల పెంపకంపై అవగాహన సదస్సు

**బాల్కొండ, విశాలభారతి:** మత్స్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మెండోరా మండలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పోచంపాడ్ లో కేజ్ కల్చర్ చేపల పెంపకంపై నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అధికారులు లైసెన్సు మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మత్స్య సంపద కమిషనర్ లచ్చిరామ్ బుక్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వం నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ చేపల పెంపకంను వినియోగించుకోవాలని అన్నారు. శ్రీరాంసాగర్ రిజర్వాయిర్ లో చేపలు వేటాడలంటే మత్స్య సహకార సంఘంలో సభ్యత్వ ఉండాలన్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ చేపలను ఉత్పత్తి చేయడమే కేజ్ కల్చర్ ప్రత్యేకత అన్నారు. ప్రస్తుతం కేజ్ కల్చర్ కొత్త టెక్నాలజీని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 4300 మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో మహిళ రైతులవి 800 సంఘాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 400 నుంచి 500 కేజ్ లను నిర్మించే అవకాశం ఉందన్నారు. సంఘాల గ్రూపుతో కాని వ్యక్తిగతంగా కూడా కేజ్ కల్చర్ ప్రభుత్వం సబ్సీడీ అందిస్తుందన్నారు. మత్స్యకారులు చేపల వేటడంతో పాటు, చేపలను స్వయంగా పెంచాలన్నదే ప్రభుత్వం లక్ష్యాన్ని అన్నారు. దీంతో మత్స్యకారులకు ఆదాయం పెరుగుతుందన్నారు. గతేడాది రాష్ట్రంలో వేటకు వెళ్లే 200 మంది మత్స్యకారులు మృతిచెందారన్నారు. వారందరికి మత్స్య శాఖ మంత్రి ప్రమాద భీమాను అందించినట్లు తెలిపారు. మత్స్యకారులకు ఆటోలు సంచార వాహనాలు అందుబాటులో ఉన్నాయని వాహనాల కొరకు మత్స్యకారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కృష్ణ, నిజామబాద్, నిర్మల్ జిల్లాల ఏడీలు రాజానర్సయ్య, నరసింహరావు, శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, ప్రవీణ్, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ కరుణశ్రీ

**నూతనకల్ విశాలభారతి:** ప్రభుత్వరంగ ఆర్టీసీ ని ప్రతి ఒక్కరు ఆదరించి ఆర్టీసీ సేవలను వినియోగించుకొని విస్తృత పరచాలని గ్రామా సర్పంచ్ తీగల కరుణశ్రీ ప్రజలను కోరారు. స్థానిక గ్రామా పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ బస్సు ఆఫీసర్ కార్యక్రమాం లో మాట్లాడుతూ ప్రజలకు అత్యంత సురక్షితమైన ప్రయాణం కేవలం ఆర్టీసీ లోనే నని ప్రజలందరూ ప్రయివేటు వాహనాలను ఎక్కకుండా ఆర్టీసీ లోనే ప్రయాణించాలన్నారు. ఆర్టీసీ విద్యార్థులకు, వికలాంగులకు ప్రతిఒక్కరికి బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. అనేక రాయితీలు ఇస్తూ ప్రజలకు రవాణాను అందించడం అభినందనీయం అన్నారు.. ప్రతి మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విలేజ్ బస్ ఆఫీసర్ బత్తుల సుధాకర్ మాట్లాడుతూ ఎండి సజ్జనార్ ఆర్టీసీ ని మరింతగా ప్రజలకు చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటునరారు .వివాహ కార్యక్రమాలకు, శుభకార్యాలకు తక్కువ అద్దె సౌకర్యం తో అందిస్తున్నారూ. మహిళకు, వృద్ధులకు టి9 టికెట్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9గంటల లోపు ప్రయాణించే 18 ఏండ్లు నిండిన మహిళలకు, 60 ఏండ్లు నిండిన వృద్ధులకు 60 కిలోమీటర్ల లోపు అప్ అండ్ డౌన్ ప్రయానిస్తే కేవలం 100 మాత్రమే చెల్లించే సదుపాయం కల్పించారు. రోజుకు 40 లక్షలకు పైగా ప్ర యాణికులను వారిని గమ్యస్థాలకు ఆర్టీసీ చేరవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా కార్యదర్శి శర్మ, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంలు, విద్యార్థులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు



### ఏసీబీ వలలో పీర్జాదిగుడా
## సానిటరీ ఇన్స్పెక్టర్ జానకి

**మేడిపల్లి విశాలభారతి:** పీర్జాదిగుడా నగర పాలక సంస్థ కార్యాలయంలో శానిటరి ఇన్స్పెక్టర్ గా నిధులు నిర్వహిస్తున్న కె.జానకి రెడ్డి సానిటరీ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ శ్రీరాములు నుండి 20,000 రూపాయలు లంచం తీసుకుంటుడగా ఏసీబీ అధికారులకు చిక్కారు సదరు కాంట్రాక్టర్ కు ఇవ్వాల్సిన చెక్ లు ఇచ్చేందుకు ఇరవై వేల రూపాయలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ ఏసీబీ ని ఆశ్రయించారు వారు బుధవారం జానకి కార్యలయం లో లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్నారు రసాయన ద్రావణ పరీక్ష చేయగా లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావటం తో జానకి తో పాటు ఆఫీస్ సబార్డినెట్ సరోజ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి ఎస్పీఈ మరియు ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు .ఏదైనా పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే చట్టప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు.



## ఎంపీపీని అవమానించిన బిఆర్ఎస్ నాయకులు.

**నడిగూడెం విశాలభారతి:** నడిగూడెం మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబును మండల బిఆర్ఎస్ నాయకులు అవమానించిన సంఘటన మండల కేంద్రంలో జరిగినది. విశ్వసనీయ సమాచార మేరకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అన్ని మండల కేంద్రాల్లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసనలు తెలపాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చినందున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమానికి మండల పార్టీ నాయకత్వం ఎంపీపీని ఆహ్వానించి ఎంపీపీ వచ్చేంత వరకు ఆగకుండా కార్యక్రమం పూర్తి చేయటం పట్ల ఆమె ఆవేదనకు గురయ్యారు. కార్యక్రమానికి ఆహ్వానించి ఎంపీపీ వస్తున్న విషయం తెలుసుకొని కావాలనే కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిసింది. మహిళా ఎంపీపీ నైనా నాకు సరైన గౌరవం ఇవ్వకుండా అవమానించడంతో ఎంపీపీ బాధపడుతూ వెళ్తున్న సంఘటన మండల చర్చనీయాంశమైంది.



## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**జఫర్ గడ్ విశాలభారతి:** జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో 7 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులను కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించడం జరిగిందని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రహ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో 50000 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తూన్నారు.వీరిలో పారిశుధ్య కార్మికులు స్విపర్లు పంప్ ఆపరేటర్లు ఎలక్షన్ షియన్లు డైవర్లు కారోబార్లు బీల్ కలెక్టరు వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారు.వీరందరు పేద బాలహివర్గాలకు చెందిన వారని తెలిపారు. గ్రామాలలో చెత్తా చెదారం మానవుల జంతువుల కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చెస్తు నిత్యం మలినాలతొ సహజీవనం చెస్తున్నా వారిపై వివక్ష చూపుతుందన్నారు. భారత రాజ్యాంగం పారిశుద్ధ్య పనులు చెస్తున్నా ప్రభుత్వాలు ఉపాధి కల్పించాలని స్థిరమైన వేతనాలు ఇవ్వాలని చెబుతున్నాప్పటికీ అబాద్యాత నుండి ప్రభుత్వాలు తప్పు కుంటున్నాయని వెంటనే ప్రభుత్వాలు వారి 14 డిమాండ్స్ లు అమలు చెయలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తునా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్య క్రమంలో నాయకులు అన్నెపు ఆజాయ్ రాజు క్రాంతికుమార్ వివేకసింగ్ నవీన్ ప్రవళిక లత మనిల యాదమ్మ రమ మధు పంచాయతీ కార్మికులు కారో బార్ తదితరులు పాల్గొన్నారు.




## పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలి

**తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి డిమాండ్.**

**ముషీరాబాద్,విశాల భారతి:** పెన్షనర్స్ సమస్యలను త్వరగతిన పరిశీలించి పరిష్కరించుటకు ప్రత్యేకంగా పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసి డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఇందిరా పార్క్ ధర్నాచౌక్లో పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జెఎసి చైర్మన్ కే లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలు ఇంక పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వ పెన్షనర్స్ బాగోగులు, వారి ఆర్థిక పరిస్థితులను ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు బకాయి ఉన్న మూడు కరువు భత్యం వాయిదాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పెన్షనర్స్ చెల్లించే కమ్యూటేషన్ విలువ తిరిగి చెల్లించే కాలాన్ని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని, అలానే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని కోరారు. పెన్షనర్స్ సమస్యలను చర్చించుకునేందుకు.. సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా పెన్షనర్ల భవన్ ఏర్పాటు చేసి నిర్మాణం కొరకు వెయ్యి గజాల స్థలం కేటాయించాలన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో పెన్షనర్స్ కు నగదు రహిత చికిత్స వర్తింపచేయాలని, అందుకోసం పెన్షనర్ల బేసిక్ పెన్షన్ నుండి ఒక శాతం తమ వంతు కాంట్రిబ్యూషన్ చెల్లిస్తామని తెలిపారు. ఈ హెచ్ ఎస్ స్కీమున యూనివర్సిటీ రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ తదితరులకు కూడా వర్తింపచేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు రెండు నెలల్లో పే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలో కనీసం రెండు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి డాక్టర్లు, మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆలిండియా స్టేట్ పెన్షన్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ పూర్ణ చంద్రరావు, ఏపీపీఎస్సీ ఫార్మర్ మెంబర్ సుధాకర్, నారాయణరావు, కృష్ణ ప్రసాద్, సుబాకర్ రావు, సూర్యనారాయణ, కృష్ణమూర్తి, రాజేంద్ర బాబు, మానయ్య, జ్ఞానేశ్వర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఫెన్షనర్స్ నిరసన కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి పెన్షన్ దారులు పాల్గొన్నారు.



## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

**బాల్కొండ విశాలభారతి:** రైతులకు 24గంటలతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గం లోని భీమ్గల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమ్గల్ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బోదిరే స్వామి మాట్లాడుతూ రైతులకు 24గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ఒక్కసారి రైతుల పొలాల వద్దకు వెళ్లి చూడాలని కోరారు.రోజుకు 6నుండి 8గంటల కంటే ఎక్కువగా కరెంట్ ఇవ్వడం లేదని,ఇచ్చిన కొద్దిపాటి కరెంటు కూడా నాణ్యమైన కరెంటు కాదని అన్నారు. దీని వల్ల రైతుల మోటార్లు, ట్రాన్స్ఫరాలు కాలిపోతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా రైతులకు వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాలని భీమ్గల్ ఎడీకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. డీసీసీ డెలిగేట్ కుంట రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ఉచిత విద్యుత్తుకు వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇవ్వరని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. అధికారంలో ఉండి కూడా రాస్తారోకోలు ధర్నాలు చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని తెలిపారు. అసలు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్తు అనేది కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక పథకం అని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు తప్పకుండా ఇస్తామని,ఇందులో ఎలాంటి సందేహం లేదని, రైతులు బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జీవన్,డిసిసి కార్యదర్శి భోజ గౌడ్,బాల్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెజె నర్సయ్య,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కల్పన, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్,జిల్లా యూత్ కార్యదర్శి చరణ్ గౌడ్,కిషన్ కేత్ కార్యదర్శి శివ క్రాంతి,నితీష్,కిషన్,నవీన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులను ట్రాఫిక్ పోలీసులు ఇబ్బంది పెట్టొద్దు.

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య..**
- **న్యాయం చేయాలని ఆర్ కృష్ణయ్య ను ఆశ్రయించిన కూరగాయల వీధి వ్యాపారులు..**



**ముషీరాబాద్,విశాల భారతి:** జీవనోపాధి కోసం కూరగాయలు పండ్లు తోపుడుబండ్లపై పెట్టుకొని అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు వేధింపులు సరికావని వెంటనే ఈ వైఖరిని మార్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సూచించారు. తోపుడుబండ్ల కూరగాయల సంక్షేమ సంఘం అధ్యక్షులు సాల సాయిలు ఆధ్వర్యంలో వీధి కూరగాయల అమ్ముకునే వారికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్య ను వారు కలిసి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం రూపంలో అందజేశారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ వారాంతపు సంతలుగా వివిధ ప్రాంతాల్లో సంచారలుగా తిరుగుతూ కూరగాయలు అమ్ముకుంటూ దినసరి కూలీలుగా కష్టపడి బతుకుతున్నారు. అలాంటి వారిని వారంతపు సంతల్లో రెండు మూడు గంటలు పెట్టుకొని అమ్ముకుని వెళ్లేవారిపై అక్కస్తూతో కార్పొరేట్ బిజినెస్, అధికారులు కుమ్మక్కై పేద వర్గాలను ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్నారని ఆరోపించారు. కూరగాయలు అమ్ముకునే వారి పట్ల పోలీసులు కఠినంగా ఉండొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాజేందర్, అనంతయ్య, జిల్లపల్లి అంజి, వారాంతపు సంత చిరు వ్యాపారులు ఎం రాజు, దివ్య, శ్రీలత, మురళి, సదానందం, కొమురయ్య, బాల కుమార్, రమేష్, నరేష్, కౌసల్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'

**తుర్కయంజాల్ -విశాలభారతి:**




విద్యా రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతం అయినట్టు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి మీసాల స్టాలిన్ అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ సంస్థలు ఫీజుల దందా కొనసాగిస్తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రుల ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా. యూనిఫామ్ ఇవ్వలేదని, కోన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుధ్య కార్మి కు లు లేరు, అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారం భమైన నిర్ధిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదన్నారు. 'మన ఊరు మనబస్తీ మనబడి' నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిపారు. కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది. లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదన్నారు. గురుకులాలు, కేజీబీవీ లు, ఇంటర్ కళాశాలలుగా అఫ్ గ్రేడ్ చేసిన కేజీబీవీలు భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడు స్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెల కొన్న సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ సంతోష్, రాసనోళ్ల ప్రకాష్, అరవింద్, భాస్కర్, పాల్గొన్నారు.



### రాములు కుటుంబాన్ని పరామర్శించిన

## అంతటి పారిజాత నరసింహ

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 4వ వార్డుకి చెందిన బైకాని రాములు కొద్దిరోజుల క్రితం పరమపదించారు. వారి దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ పాల్గొని రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కర్దురి అంజిరెడ్డి, దేశబోయిన మల్లేష్,పాల సంగం డైరెక్టర్ లు యాదయ్య, పాల్గొన్నారు.



## రైతులపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ

**కోదాడవిశాలభారతి:** రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తేసరిపోతుందంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల కోదాడ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల నిరసిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయం పండగల మారడాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల విషం కక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా తెలంగాణ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా, మధుసూదన్, పార్టీ మాజీ అధ్యక్షులు కుకడపు బాబు, కౌన్సిలర్లు కోట మధు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ, ఖాజా మొయినుద్దీన్, చింతల నాగేశ్వరరావు, మేదర లలిత, నెమ్మది దేవమణి, గ్రంధాలయ చైర్మన్ రహీం, సంపేట ఉపేందర్, పోటు రంగారావు, గంధం పాండు, బత్తుల ఉపేందర్, ఇమ్రాన్ ఖాన్, టిఆర్ఎస్వి అధ్యక్షులు వంశీ నాని, ముస్తఫా, అబిధర్ నాయుడు, సంగిశెట్టి గోపాల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధికి కృషి చేయండి

**తుర్కయంజాల్- విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని సమస్యలను పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డిని స్థానిక నేతలు కలిసి విన్నవించారు. 21వ వార్డులోని శ్రీసూర్యసాయినగర్ కాలనీ, జనచైతన్య కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ నుంచి నిధులు మంజూరు చేయించేలా చూడాలని కిషన్రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కిషన్రెడ్డి వెంటనే ఎస్టిమేషన్ వేసి పంపించాలని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీకి ఎంత ఖర్చయినా వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మకార్తీక్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల ద్వారా మాకు ఉద్యోగాలు ఇవ్వండి.

**హైదరాబాద్,విశాల భారతి:**

వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను విద్యార్హతలకు తగ్గట్టుగా వెంటనే భర్తీ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో కారుణ్య నియామకాల బాధితులు ప్లకార్డ్స్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మౌనిక, అనిల్, నాగరాజు, ఆనంద్, నిఖిల్, సాహితీ, సతీష్, సాయిరాం, కృష్ణ, విజయ్, ఆనిల్, ఆనంద్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల కోసం ప్రభుత్వ శాఖలో ఆరు సంవత్సరాల నుండి నియామకాల గురించి ఎదురుచూస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కనీసం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్వతులకు తగ్గట్టుగా కారుణ్య నియామకుల కోసం దరఖాస్తు పెట్టుకున్నామని ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగం రాలేదన్నారు. ఉద్యోగం చేసే వారిని పోగొట్టుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని ప్రభుత్వం స్పందించి వెంటనే మా చదువుకు తగ్గట్టుగా నియామకాలు చేపట్టాలని కోరారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి**

**నల్గొండ విశాలభారతి:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు టోకెన్ సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ, జిల్లా మైనారిటీ సెల్ సంపూర్ణమద్దతు తెలిపింది.ఈ సందర్భంగా బీఎస్పీ నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు, న్యాయవాది దున్న లింగస్వామి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస గౌరవ వేతనం 26000/కి పెంచాలని, కొత్తగా ప్రభుత్వం వారు సూచించిన ఆహార మెనూ ప్రకారం వంట సామాగ్రికి, ఇతర ఆహార పదార్థాలకు ఇచ్చే బిల్లును పెంచాలన్నారు.పెండింగ్లో ఉన్న బకాయిలను త్వరలో చెల్లించాలని,మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, బకాయిలు , బిల్లుల కొరకు బడ్జెట్ కేటాయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా నిరవధిక సమ్మె చేపడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా , కో కన్వీనర్ షేక్ సద్దాం అసెంబ్లీ కన్వీనర్ రషీద్ , మున్సిపాలిటీ 28 వార్డ్ ఇంచార్జ్ మహమ్మద్ రహీం , కరామత్ అలీ తదితరులు పాల్గొన్నారు.





# గచ్చిబౌలి కేశవ్ నగర్ లో ప్రభుత్వ పాఠశాల నూతన భవన సముదాయం ప్రారంభం

- **సీఎం కేసీఆర్ మనవడు హిమాన్షు ,విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డితో కలిసి ప్రారంభం.**
- **హిమాన్షు రూ.కోటి వెచ్చించి దత్తత పాఠశాలను అన్ని సౌకర్యాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దారు.**

**శేరిలింగంపల్లివిశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కేశవ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నూతన సముదాయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు,మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు, ప్రభుత్వ విప్ గాంధీతో కలిసి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు,ఒక్రిడ్జి పాఠశాల సిఏఎస్ అధ్యక్షుడు హిమాన్షు రావు జన్మదినం సందర్భంగా సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి హిమాన్షు రావుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చాలా మంది పుట్టిన రోజులు స్నేహితులు,బంధువుల మధ్యలో హంగు ఆర్భాటాలతో చేసుకుంటారని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనువడు అయిన హిమాన్షు రావు పేద,మధ్యతరగతి విద్యార్థుల మధ్యలో చేసుకోవటం అభినందనీయమన్నారు.క్యాన్సర్ ఆసుపత్రితో పాటు, అనాధ ఆశ్రమంలో, వృద్ధాశ్రమామంలో జరుపుకోవడం నేటి యువతకు ఒక గొప్ప సందేశం ఇచ్చినట్లయిందన్నారు.తాను చదివే ఒక్రిడ్జి పాఠశాల విద్యార్థులతో కలిసి సేవ కార్యక్రమాలు చేపట్టడటం సంతోషాదాయకం అన్నారు. పేద విద్యార్థులు చదివే కేశవ నగర్ పాఠశాలను దత్తత తీసుకొని అన్ని హంగులతో తీర్చిదిద్దటం ఎంతో గొప్ప విషయం అన్నారు.అదే విధంగా చెరువు సుందరికరణ పనులు చేపట్టడానికి ముందుకురావటం శుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పేద విద్యార్థుల గురుంచి తపన పడుతుంటారని,అలాంటి లక్షణాలే వారి మనువనికి రావటం జరిగిందన్నారు. కేటీఆర్ కూడా గంభీరావు పేలో ఒక పాఠశాల ప్రారంభానికి వెళ్లి తన అమ్మమ్మ పేరుతో పాఠశాల నిర్మాణానికి ముందుకు వచ్చి పూర్తి చేసారన్నారు.ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనట్లు, విద్యార్థులతో ఓ సామాన్యునిగా కలిసిపోయిన హిమాన్షు రావును మంత్రి అభినందించారు. నూతనంగా నిర్మించిన పాఠశాలలో అంగన్ వాడి నుండి డిజిటల్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించారని, ఇందులో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలకు పేద విద్యార్థులే వస్తారని,వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని చెబుతుంటారని,అందులో భాగంగా రాష్ట్రంలోని 26 వేల పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించటానికి 7200 కోట్ల పై చిలుకు నిధులు కేటాయించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య,నోట్ పుస్తకాలు అందిస్తూ,డ్రెస్సులు ఇస్తూ, ఉదయం పూట రాగి జావా అల్పాహారంగా అందిస్తున్నారన్నారు.చాలా మంది ఇంగ్లీష్ మీడియం కోసమే ప్రయివేటు పాఠశాలలకు పోతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన ప్రారంభించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేజీ టూ పీజీ నినాదాన్ని మాటలతో కాకుండా చేతలతో చూపెట్టారని మంత్రి పేర్కొన్నారు.1000 గురుకులాలు స్థాపించి,వాటిలో పాత వాటితో కలుపుకొని 1200 గురుకులాలు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసారన్నారు. అన్ని శాఖల్లో కలిపి 1450 జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే



ముఖ్యమంత్రి కేసీఆర్ నా మనుమడు ఏ బియ్యంతో తింటే అదే బియ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తినాలని చెప్పారని,నేటికి అదేవిధంగా అమలు చేస్తున్నారన్నారు.తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లిన రాణించేలా తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఆ దిశగా నేడు అడుగులు పడ్డాయన్నారు.ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువల బోధించాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన అనంతరం వారితో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ఒక్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ దీపికా రావు గారు,సిఏఎస్ కో ఆర్డినేటర్, ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు.



## కేవలం ఎన్నికలప్పుడే ఓటర్లు గుర్తుకొస్తే ఎలా..!

**-దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి**

**విశాల భారతి సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణం 10వ వార్డ్ గాంధీనగర్ లోని 21వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజరై ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం పత్రిక మిత్రులతో మాట్లాడుతూ.. అడుగడుగునా ఎంతోమంది పద్మశాలి బంధువులు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి వారి ఆశీర్వాదాలు ఇచ్చారని, అదే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు పద్మశాలిలను ఆదుకోవడానికి మాత్రం హృదయం లేదని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది పద్మశాలీలు ఉంటే కనీసం ఒక ఎమ్మెల్యే కూడా లేకపోవడం సిగ్గుచేటు అని ఈ బీఆర్ఎస్ పాలనలో దొరలకు, భూస్వాములకు మాత్రమే అధికారం ఇస్తుంది అని, కేవలం ఎన్నికలప్పుడే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటర్లు గుర్తుకొస్తారని, ప్రజలను కేవలం ఓటు యంత్రంగా చూస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా బీసీలందరూ ముందుకు వచ్చి ఏ విధంగానైతే తెలంగాణ సాధించుకున్నామొ అదేవిధంగా కొందరి తెలంగాణను అందరి తెలంగాణగా తీర్చిదిద్ది బహుజన తెలంగాణగా మార్చాలనికోరారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి క్యాదరి రమేశ్, మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, నాయకులు కుమ్మరి కుంట రవికుమార్, సిపెల్లి కొమురయ్య, కొర్రె కిరణ్, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, స్థానికులు గోలి శ్రీనివాస్, బొద్దుల చక్రపాణి, ఇనగంటి ఆగయ్య , తుమ్మ రాజేశం, ఎల్ల వీరేశం, నల్ల రాయమల్లు, కుర్మ రాజేశం, బుల్లి రాజయ్య, ఇనుగంటి చంద్రమౌళి, ఎల్లె నాగభూషణ్, బివిఫ్ టీం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లివిశాలభారతి :** సివైజి బ్రిక్స్ ఇండస్ట్రీస్ అధినేత,లయన్స్ క్లబ్ ఆఫ్ శేరిలింగంపల్లి మిత్ర అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చౌటకూరి యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకను బుధవారం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. యాదగిరి గౌడ్ జన్మదిన పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రొఫెసర్ పివై రమేష్ ఆధ్వర్యంలో ఆయనను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ యాదగిరి గౌడ్ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూ గలరని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, కంది జ్ఞానేశ్వర్,ఎండి హనీఫ్, తదితరులు ఉన్నారు.



## కాంగ్రెసొల్లు కావాలనే భూ ఆరోపణలు చేస్తున్నరు

**నర్సింహులపేటవిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ వాళ్ళు కావాలనే తనపై భూ ఆరోపణ చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా లీడర్, ఎంపీపీ భర్త టేకుల యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. వంతడపల గ్రామ శివారు కస్తూర్బా గాంధీ స్కూల్ పక్కన తనకు పూర్వం నుండి 6.30ఎకరాల వ్యవసాయ భూమి ఉందని దీనిలో 2 ఎకరాల భూమిని కస్తూర్బాగాంధీ స్కూల్ కు విరాళంగా ఇచ్చామన్నారు.విరాళం ఇచ్చిన వ్యక్తి ఎలా కబ్జా చేస్తానని తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత రెండు రోజుల క్రితం తాను డిఫెన్స్ ఆఫీసర్ భూమిని కబ్జా చేసినట్లు తప్పుడు వార్తలు ప్రచురిస్తూ సమాజంలో తనను బ్లేమ్ చేయాలని చూస్తున్నారన్నారు.సర్వే చేయిస్తే ఎవరి భూమి అనేది తెలుతుందని ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్నమని అనవసరంగా బయటకు లాగలని చూస్తున్నారని తెలిపారు.తన భూమిని లాక్కోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆఫీసర్లు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు..



## కేసీఆర్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం..

**vనర్సింహులపేటవిశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట అంబేద్కర్ సెంటర్ లో కేసీఆర్, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను ఆయా లీడర్లు దహనం చేశారు. ఉచిత కరెంట్ పై టీపీసీసీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ లీడర్లు దహనం చేశారు. దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ లీడర్లు తమ అభిమాన లీడర్ మాటలను బీఆర్ఎస్ లీడర్లు వక్రీకరించి దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటని నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఒకే కూడలిలో ఇరువురి దిష్టిబొమ్మలను దహనం చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.






## అద్భుతమైన విద్య వ్యవస్థకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందిబండి రమేష్

- **తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు విద్యా వ్యవస్థలో నైపుణ్యాల అమలు**

**శేరిలింగంపల్లివిశాలభారతి**: అద్భుతమైన విద్యా వ్యవస్థ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం బండి రమేష్ సేవా సమితి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు స్కూల్లోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు,తాగునీటి సమస్యలను బండి రమేష్ కి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యతోపాటు గురుకులల్లో చదువుకుంటున్న విద్యార్థులకు టెక్నాలజీ,ఐటీ రంగాలను ప్రోత్సహిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి సాధించేందుకు విద్యా వ్యవస్థలో వివిధ నైపుణ్యాలను అమలు చేసిందని అన్నారు. పాఠశాలలో అధునాతన సౌకర్యాలను అందిపుచ్చుకొని వివిధ నైపుణ్యాలలో విద్యార్థులు రాణిస్తున్నారు. మైనారిటీ జనాభా పిల్లలకు రెసిడెన్షియల్ విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం 2015లో మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీని స్థాపించింది అన్నారు.విద్య వల్లే విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి రాష్ట్ర అభివృద్ధిలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు,స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ అరుణ శ్రీ, ప్రసాద్ మురళీధర్ భాస్కర్ రవీందర్ యాదగిరి, సంగారెడ్డి, నరసింహారావు,బాలరాజ్, అరుణ,సలీం,రవీందర్,సత్య రెడ్డి,అంజద్,సిల్వర్ మనీష్, మునాఫ్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్**

**శాలిగౌరారంవిశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 24 గంటల కరెంటు ఇస్తానని ఇచ్చిన హామీని కేసీఆర్ నెరవేర్చడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం రైతులని మోసం చేసిందని విద్యుత్ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతిజరిగిందన్నారు.పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని బిఆర్ ఎస్ వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీనే ఉచిత కరెంట్ ను తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని,అధికారం లోకి రాగానే రైతులకి రుణమాఫీ ఇంకా అనేక పథకాలు అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాధారం ఎంపీటీసీ నోముల జనార్ధన్,బిసి సెల్ జిల్లా కార్యదర్శి నిమ్మల కృష్ణ మూర్తి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్,SC సెల్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల నరేష్, సీనియర్ నాయకులు గూని వెంకటయ్య,కడారి అంజయ్య,NSUI మండల అధ్యక్షులు లోడగి మహేష్,NSUI ఉపాధ్యక్షుడు కట్లకుంట్ల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అన్నెబోయిన అనిల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మహేష్, భాషబోయిన అంజి, కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్ రెడ్డి,కుర్ర సోమయ్య, జితేందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



## అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరగా కేటాయించండిజనసేన

- **కాలయాపన చేయకుండా సత్వరమే లబ్ధిదారులకు అందజేయాలి**
- **రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావుకి వినతి పత్రం అందజేసిన జనసేన సైనికులు**

**శేరిలింగంపల్లివిశాలభారతి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావును కలిసి జనసేన పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కృషి చేస్తుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధి చెందినప్పటికీ ఇప్పటికీ దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్నటువంటి ప్రజలు లక్షల్లో ఉన్నారని,వందలకొద్ది మురికివాడల్లో లక్షలాదిమంది ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు.తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి బ్రతుకుతెరువు వచ్చి అద్దె ఇళ్లలో బతుకు బండిని లాగుతున్న వారు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి అభాగ్యులకు ఎన్నో ఆశలు కల్పించి ఎంతో ఆర్భాటంగా కొల్లూరులో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ముఖ్యమంత్రి ప్రారంభించి బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే పంచిపెట్టారని విమర్శించారు. తెలంగాణ ప్రజల పన్నుతో నిర్మించిన ఇండ్లను తెలంగాణ ప్రజలకు పంచి పెట్టాలన్నారు. అర్హులైన ప్రతి పేద మధ్యతరగతి లబ్ధిదారుడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లేని పక్షంలో శేరు లింగంపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్క ప్రజాప్రతిని తిరిగి ఇచ్చేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కళ్యాణ్ చక్రవర్తి,హనుమంతు నాయక్,ప్రశాంత్,బి.అరుణ్ కుమార్,దుర్గాప్రసాద్,సందీప్, శ్రవణ్,గాంధీ,అశోక్,దాక్షాయిని, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మరింత చేరువలో ప్రభుత్వ వైద్య సేవలు



- పటాన్ చెరు నియోజకవర్గానికి 15 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల మంజూరు
- మూడు కోట్ల రూపాయల నిధుల విడుదల
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజల అవసరాల కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నియోజకవర్గానికి ఒకేసారి 15 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకవైపు పారిశ్రామిక రంగం మరోవైపు రియల్ ఎస్టేట్ రంగంలో పటాన్ చెరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో నిరుపేద మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇటీవల మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. విజ్ఞప్తి చేసిన మూడు రోజుల్లోనే నియోజకవర్గ పరిధి లోని అమీన్ పూర్, బీరంగూడ, గుమ్మడిదల, అన్నారం దాచారం, గుమ్మడిదల, లక్డారం, ముత్తంగి, రుద్రారం, నల్తూరు, శివానగర్, భానూరు, బొల్లారం, జిన్నారంలలో ఉప కేంద్రాలు ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఉపకేంద్ర నిర్మాణానికి 20 లక్షల రూపాయల చొప్పున మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని ఖతం చేద్దాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఇస్నాపూర్ లో భారీ నిరసన.. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

**పటాన్ చెరు-విశాలభారతి :**

తెలంగాణ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అనవసరం అంటూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బుధవారం పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొనువను దహనం చేశారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగం పట్ల పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అహంకారతపూరితంగా వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ దిగజారుడుతనాన్ని సూచిస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న విప్లవత్మక సంస్కరణల మూలంగా దేశంలోని అత్యధికంగా వరి ధాన్యం ఉత్పత్తి సాధ్యమవుతుంది అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతి పక్ష నాయకులు బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనలేక విలువలు లేని రాజకీయాలు చేయడం దుర్మార్గమని అన్నారు.
రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, అఫ్జల్, మేరాజ్ ఖాన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

- ఆధునిక వసతులతో పంచాయతీ భవనాలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ పల్లెలు
- స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి
- ముత్తంగిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

**పటాన్ చెరువిశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉపేందర్ తో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ప్రజలకు పరిపాలన మరింత చేరువ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా చిన్న గ్రామ పంచాయతీలు, చిన్న మండలాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత పాలకుల హాయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామపంచాయతీలకు పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతినెల నిధులు అందజేస్తూ సరికొత్త విప్లవానికి నాంది పలికారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పురాతన పంచాయతీ భవనాల స్థానంలో అత్యంత ఆధునిక వసతులతో విశాలమైన నిర్మాణాలతో పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి మేరకు ఔటర్ రింగ్ రోడ్డు నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు లైటింగ్ సౌకర్యంతో పాటు, ఇస్నాపూర్ నుండి ముత్తంగి గ్రామానికి ఫార్మేషన్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధిలో ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, జెడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మేరాజ్ ఖాన్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు సమంజసం కాదు

**రాంచందర్ గౌడ్**

**సూర్యాపేటవిశాలభారతి:** నిరాధారమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదని పోలీసు అధికారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బి.రామ చందర్ గౌడ్ ఒక ప్రకటనలో ఖండించారు. "గెస్ట్ హౌజ్ లో శ్రీనివాస లీలలు?" అంటూ జిల్లా పోలీసు మోటారు ట్రాన్స్ పోర్ట్ అధికారి పై ఒక వార్తను ప్రముఖ పత్రిక ప్రచురించిందని రాంచందర్ గౌడ్ అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఒక వేళ మీ దగ్గర ఏవైనా ఆధారాలు ఉంటే జిల్లా పోలీసు ఉన్నతాధికారికి సమర్పించాలని కోరుతున్నాం. ఆధారాలు ఉంటే ఎవరిమీదైనా చర్యలు తీసుకోవాల్సిందే. వార్త ప్రచురణకు ముందు కనీసం బాధితుడి వివరణకూడా తీసుకోకుండా వార్తను వండి ప్రచురించడాన్ని ఏమి జర్నలిజం అంటారని అన్నారు. ఈ వార్త పోలీసు ఉద్యోగి, వారి కుటుంబ సభ్యుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే ఉద్దేశ్యంతో ప్రచురించిన వార్తగా మేము భావిస్తున్నమన్నారు. ఈ వార్తను చూసిన వారి కుటుంభ సభ్యులు తీవ్రమైన భాద, మనో వేదనకు గురైనారు. వారి వ్యక్తిగత జీవితానికి తీవ్ర భంగం కలిగింది. మాకున్న సమాచారం ప్రకారం ఈ వార్త కల్పితం అని తేలింది. దీనిలో వాస్తవం లేదు. దీనిని మేము పత్రికా ముఖంగా కండిస్తున్నా మని ఈ తప్పుడు వార్తను ప్రచురించినందుకు సదరు పత్రిక యాజమాన్యంపై, సంభందిత రిపోర్టర్ పై పరువునష్టం దావా వేస్తామని రాష్ట్ర ప్రెస్ అండ్ మీడియా అకాడమీకి, జిల్లా కలక్టర్ కి, జిల్లా పోలీసు ఉన్నతాధికారికి పిర్యాదు చేస్తాము. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అయిన పత్రికలు వ్యక్తుల జీవితాలను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరుతున్నామని అన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నందిగామ గ్రామంలో గొర్రెల యూనిట్ల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా గొల్ల కురుమల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా బుధవారం మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గొల్ల కురుమలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 12 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..20 మేకలు ఒక పోతేలుతో కూడిన యూనిట్ ధర ఒక లక్ష 75 వేల రూపాయలు కాగా సభ్యుడు 43,750 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం ఒక లక్ష 31 వేల 350 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, గొల్ల కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## హైగ్రో పరిశ్రమలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి..
# నష్టపరిహారం అందజేసిన కోలన్ బాల్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ విశాల భారతి.:** జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామిక వాడలోని హైగ్రో పరిశ్రమలో ఇటీవల చనిపోయిన శ్రీనివాస్ అనే కార్మికుడు కుటుంబానికి యాజమాన్యంతో మాట్లాడి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం జిన్నారం మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి నష్టపరిహారాన్ని మృతుని భార్య మమతకు వారి పిల్లల పేర్ల చెరువు పది లక్షల చొప్పున ఫిక్సిడ్ డిపాజిట్ పత్రాలను పరిశ్రమ యాజమాన్యంతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం బిజెపి అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్‌ను నమ్మకండి



**బొల్లారం మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ విశాల భారతి:** రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ను ఎప్పటికీ నమ్మవద్దని కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలని బొల్లారం మున్సిపాలిటీ ఆరవ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని తీసేస్తామని మూడు ఎకరాల భూమి రైతులకు మూడు గంటల కరెంటు అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని ఈ విషయమై సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు.కాంగ్రెస్ వాళ్లు రైతులను చిన్నచూపు చూడడము తగదని రైతే రాజు కష్టేఫలి నమ్ముకుని బతికిన రైతుని అవమానించడం ముమ్మాటికి తప్పేనని ఆయన అన్నారు నోట్లు ఓట్ల రాజకీయము తప్ప రైతులను ఈనాడు పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుండ్ల మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాల వరలక్ష్మిని అభినందించిన గోదావరి

**పటాన్ చెరువిశాలభారతి :** గుమ్మడిదలకు చెందిన బాల వరలక్ష్మి ఐఐయస్పి( ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ప్రొఫెషనల్)కి సెలెక్ట్ కావడం జరిగింది. ఫస్ట్ ర్యాంక్ రావడంతో ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి బాల వరలక్ష్మిని అభినందించారు, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల అధ్యక్షులు యాదగిరి, రాఘవ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, బాల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సంగారెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ విశాల భారతి:** బొల్లారం మునిసిపల్ కమిషనర్ గా సంగారెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం పరిసర ప్రాంతంలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా సహకరించాలని ఆయన కోరారు. బదిలీపై వెళ్తున్న రాజేంద్ర కుమార్ ను స్థానిక నాయకులు సిబ్బంది ఆయనకు వీడ్కోలు పలికారు ఘనంగా ఇరువురిని సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిజేఆర్ క్రీడోత్సవాలు

**పెన్‌పహాడ్ విశాలభారతి:** జగదీశ్వర్ రెడ్డి జిజెఆర్ కప్ క్రీడోత్సవాల భాగంగా మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను జగదీశ్ రెడ్డి తనయుడు వేణు రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేణు రెడ్డి,జడ్పిటిసి అనిత, అంజయ్య మండల అధ్యక్షుడు దొంగరి యుగేంద్ర,పి ఎస్ సి ఎస్ చైర్మన్ లు నాతల జానకి రామ్ రెడ్డి,వెన్న సీతారాం రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పై బిజేపి కక్షసాధింపు రాజకీయాలు అప్రజాస్వామికం సామెల్ కార్తీక్




**శేరిలింగంపల్లివిశాలభారతి:** దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ముగిసిపోయినా కేసులో సూరత్ కోర్టు ఇచ్చిన రెండు సంవత్సరాల జైలు తీర్పుపై కనీసం అప్పీల్ కూడ స్వీకరించకుండ కక్ష సాదింపుగా తిర్కరించడాన్ని నిరసిస్తూ ఎ.ఐ.సి.సి ఆదేశాల మేరకు గాంధీ భవన్ లోని గాంధీ విగ్రహం ఎదుట టి.పి.సి.సి పిలుపునిచ్చిన మౌన సత్యాగ్రహ దీక్షలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, రాష్ట్ర ఓ.బి.సి సెల్ సహాయ సమన్వయకర్త హరికిషన్, 106 శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ సామెల్ కార్తీక్ తదితరులు పై పాల్గోన్నారు



## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బి.ఎస్.పి కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్**

**మోతె విశాలభారతి:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గత ఏడు రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు బహుజన సమాజ్పా ర్టీ కోదాడ నియోజక వర్గ ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ వారి యొక్క న్యాయమైన డిమాండ్ లను చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఉద్యోగ భద్రత, కనీస వేతనం, 8 గం. ల పని వేళలు, ఆరోగ్య భద్రత,ఇవన్నీ కనీస అవసరాలు గా భావించి కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను నెరవేర్చాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ ఉద్యమిస్తోందని హెచ్చరించారు.ఈ సమస్యలపై తక్షణమే స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ . ప్రవీణ్ కుమార్ సార్ గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీడియో కాల్ మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువచ్చి మీ డిమాండ్లను నెరవేర్చుటకు బహుజన సమాజ్ పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని రాబోయే ఎలక్షన్ల లో బీఎస్పీ పార్టీని గెలిపిస్తే మొదటి సంతకం గ్రామ పంచాయతీ కార్మికుల రెగ్యులర్ ఫైల్ పై సంతకం పెడతామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి.దశరథ, మునగాల మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పార్టీ నాయకులు, కె. వీరస్వామి ,యరసాని. కృష్ణ, మహేష్, వెంకటేష్, పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**అడవిదేవులపల్లివిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 24గంటల ఉచిత కరెంటు పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపు మేరకు అడవిదేవులపల్లి బస్టాండ్ ఆవరణలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కురాకుల చిన్నరామయ్య మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తూ, రైతు భీమా, రైతు బంధు, పోడు భూముల పట్టాలు లాంటి ఎన్నో రకాల ప్రయోజనాలు చేపట్టింది, కాగా రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ 3ఎకరాలకు మూడు గంటలే విద్యుత్ సరిపోతుందనటం, వారు అధికారంలో రాగానే కేవలం 3 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తామనటం రైతుల పట్ల వారి వ్యతిరేకతకు నిదర్శనం" అని వ్యాఖ్యానించారు..ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల కార్యదర్శి కుర్ర శ్రీను, జెడ్పిటిసి కుర్ర సేవ్య నాయక్,వైస్ ఎంపిపి మల్లేశ్వరి గోపీనాథ్,సర్పంచ్ లు ఫకీరా నాయక్, సామ్యా నాయక్,బాలా నాయక్, నాగేంద్రమ్మ రామారావు, కొండలు,బాలు నాయక్, యువజన అధ్యక్షులు కొర్ర అశోక్ ,బిఆర్ ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు నేనావత్ శ్రీను,రమావత్ తావుర్యా నాయక్,బిఆర్ఎస్ నాయకులు హుస్సేన్ , నాగులు,కలకొండ శ్రీను, సత్యం,పసుపులేటి చెన్న కేశవులు, గుండా సీతారామయ్య, చందు,జయరాం, ఫకీరా తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**కోదాడ విశాలభారతి:**వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు అన్నారు. బుధవారం టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ సంస్థల దగ్గర కమిషన్ల కోసమే కెసిఆర్ ఉచిత కరెంటు పేరుతో కెసిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా రైతులకు 10 గంటలకు మించి నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. విద్యుత్ కొనుగోళ్ళలో వేల కోట్ల లో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకే విద్యుత్ పేరుతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నేటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయలు రుణమాఫీ అమలు చేయకుండా రైతులను మోసగించిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని వేలెత్తి చూపించే అర్హత లేదన్నారు. రైతులకు ఉచితవిద్యుత్, ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కర్రి సుబ్బారావు, షాబుద్దీన్, గంధం యాదగిరి, వరప్రసాద్ రెడ్డి, దేగ శ్రీధర్, పిడతల శ్రీను, పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, బాగ్దాద్, భాజాన్, రజనీకాంత్, మాతంగి బసవయ్య, సైది బాబు, దాదావలి, కంబాల ప్రసాద్, బాబా, ఖాజా గౌడ్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యం




**కోదాడ విశాలభారతి:**విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని ఏ ఐ ఎస్ ఎఫ్ పి డి ఎస్ యు పివైఎల్, ఏ ఐ వై ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా కోదాడ పట్టణం, చిలుకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బందు చేయించారు. అనంతరం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరేష్, పీ డీ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రరావు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు దాసరి సాయికృష్ణ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటినా గాని ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించ లేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తుతో ఈ ప్రభుత్వాలు ఆటలాడుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించలేదని విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థలలో బాత్రూములు టాయిలెట్స్ పూర్తిస్థాయిలో నిర్మించి స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అక్రమంగా లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న గాని సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వాలు గానీ స్పందించకపోవడం ఆ పాఠశాలల పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు. టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ ఇంకా వివిధ రకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ఆయా పాఠశాలలపై అధికారులు దృష్టి పెట్టి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న 5300 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అప్లై చేసుకున్న ప్రతి పేద విద్యార్థికి స్కాలర్షిప్లను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల్లో భాగంగా నాడు కెసిఆర్ ఇచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథక హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబా, అనిల్, సాయి, కళ్యాణ్, నందు, వేణు, ఉదయ్, ప్రవీణ్, మణి, చరణ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రదానోపాధ్యాయుడు వ్యవసాయం

- **పాఠాలు చెప్పడం మరిచి వ్యవసాయం చేస్తున్నవైనం.?**
- **వాలంటీర్ తో కాలం వెల్లదీత.?**
- **పూర్తి వివరాలతో త్వరలో ప్రత్యేక కథనం**

**చిట్యాల విశాలభారతి:** అతనో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు నేర్పాల్సిన అతను తన సొంత ప్రయోజనాల నిమిత్తం కొన్ని రోజులు వ్యవసాయం చేస్తూ కొన్ని రోజులు పాఠాలు చెపుతున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు వ్యవసాయం చేయడమేంటి అనుమానం రావచ్చు. నిజమే తనకున్న పలుకుబడి, తెలివితేటలతో వ్యవసాయం చేసిన రోజు కూడా పాఠశాలకు హాజరైనట్టు సంతకాలు పెడుతూ వ్యవసాయం చేస్తున్నాడు. ప్రతినెల ప్రభుత్వం ఇచ్చే జీతం తీసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుని గాలికొదిలేసాడు. వాలంటీర్ ని నియమించుకుని అతనే జీతం ఇస్తూ తన పనులు చేసుకుకుంటున్న వైనం. మరి విద్యార్థుల భవిష్యత్తు సంగతి ఏంటి.? విద్యార్థులకు పాఠాలు ఎవరు చెప్పాలి.? ఉన్నతాధికారులకు విషయం తెలియదా.? సదరు ప్రధానోపాధ్యాయుని వెనకాల ఉన్నది ఎవరు.? పూర్తి వివరాలతో విశాలభారతి దినపత్రికలో ప్రత్యేక కథనం త్వరలో..




## ప్రభుత్వ బడుల మూసివేతను నిలిపివేయాలి

**డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య**

**శాలిగౌరారంవిశాలభారతి:** ప్రభుత్వం బడుల మూసివేతను నిలిపివేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్నారని మూసివేతకు అధికారులు ఆదేశించారని విషయం తెలుసుకున్న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అడ్లూరు గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ బడులను కాపాడుకుందామని, ప్రజలు సైతం సహకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కల్పించకుండా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు రావడంలేదని పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు మరిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా నాయకులు ఆర్ విజయ్ కుమార్ వెంకులు వెంకటేశం ఇందూరు సాగర్ ఉపాధ్యాయులు గ్రామస్తులు యువకులు విద్యార్థి సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.




## విద్య సంస్థల బంద్ విజయవంతం

**హుజూర్ నగర్ విశాలభారతి:** విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ పిలుపును జరిగింది. అందులో భాగంగా నేడు హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలో విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేటు, కార్పోరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. లక్షల రూపాయల ఫీజులు దోపిడీ ప్రవేటు, కార్పోరేట్ పాఠశాల లో జరుగుతున్న ఫీజులను దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్ లను తక్షణమే అందించాలని మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చూసి తక్షణమే 7000 కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల అన్నిటికీ మన ఊరు మనబడి కార్యక్రమా వర్తింపజేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసి , పర్యవేక్షణ అధికారులైన డీఈవో, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రైవేటు, కార్పోరేట్ ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతులు లేకుండా నడిపిస్తున్నటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని అని అన్నారు. విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు ఇచ్చి, హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు నూనె కళ్యాణ్, భాను, కామల ఉదయ్, ప్రవీణ్, చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## నడిగూడెంలో దీక్షలో వంట వార్పు

**నడిగూడెంవిశాలభారతి:**గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్నాయని సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె బుధవారానికి ఏడవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రోడ్డుపై వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మా సమస్యలను గుర్తించి త్వరగా పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత గల కార్మికులను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని గ్రామ పంచాయతీ కార్మికులందరికి కనీస వేతన చట్టం అమలు చేయాలని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అధ్యక్షులు చిమట నాగరాజ్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**ఓరుగంటి ప్రభాకర్**
**తెలుగుదేశం పార్టీ కోదాడ ఇంచార్జ్**

**నడిగూడెంవిశాలభారతి:** గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోదాడ తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సాధనకై గత ఏడు రోజులుగా చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సోషనీయమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులచే పెట్టి చాకిరి చేయించుకొని వారికి ప్రభుత్వం కనీస వేతన చట్టం అమలు చేయకపోవడం సమంజసం కాదన్నారు. వారి సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుండు నాగేశ్వరరావు, కొల్లు నర్సయ్య ,పల్లపు నాగేశ్వరరావు దొంతగాని శ్రీనివాస్ దేవరంగుల వీరన్న బూరుగడ్డ తామస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**నూతనకల్ విశాలభారతి:** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు పిడిఎస్ యు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా నూతనకల్ మండల కేంద్రంలో విద్యా సంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పిడిఎస్ యు, సూర్యాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భారత్ , ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉప్పుల మధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది .లక్షల రూపాయల ఫీజులు దోపిడీ ప్రవేటు ,కార్పోరేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.పాఠశాలల అభివృద్ధి మౌలిక వసతుల కల్పన నియామకాలకు సంబంధించి బడ్జెట్లో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని గుర్తు చేశారు. తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రైవేటు ,కార్పోరేట్ ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతులు లేకుండా నడిపిస్తున్నటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు .హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ బంద్ లో పిడిఎస్యూ నాయకులు ఉప్పుల మని కుమార్,మనోహర్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల సందీప్,బత్తుల తిర్మలేష్,కుసు బాలకృష్ణ,తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి సినిమా
గురువారం, 13 జూలై 2023, హైదరాబాద్
CINEMA



# 'లాల్ సలాం' షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తుండటం విశేషం. రజినీకాంత్ కీలక పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెంజెండ్ కపిల్ దేవ్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాలో రజినీకాంత్ మొయిద్దీన్ అనే పవర్ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయ్యింది. ఈ విషయాన్ని చిత్ర దర్శకురాలు ఐశ్వర్య రజినీకాంత్ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ''మీతో సినిమా చేయటం ఓ అద్భుతం. నాన్నా.. మీరు ఎప్పుడూ నటనతో మ్యాజిక్ చేస్తుంటారు... 'లాల్ సలాం'లో మొయిద్దీన్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి'' అని ఆమె పేర్కొన్నారు. రజినీకాంత్ సహా ఎంటైర్ యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఆమె షేర్ చేశారు. ఈ సందర్భంగా.. లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ''మా బ్యానర్‌లో రజినీకాంత్‌గారు నటించటం మాకెప్పుడూ గర్వకారణంగానే ఉంటుంది. లాల్ సలాం సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాలని ఆయన్ని రిక్వెస్ట్ చేయగానే వెంటనే చేస్తానని అన్నారు. ఆయన్ని ఓ పవర్ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఐశ్వర్యా రజనీకాంత్‌గారు పర్‌ఫెక్ట్ ప్లానింగ్‌తో ఈ మూవీలో రజినీకాంత్‌గారి పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేశారు.త్వరలోనే మరిన్ని విషయాలను తెలియజేస్తాం'' అన్నారు.

# 'ఖుషి' నుంచి 'ఆరాధ్య' సాంగ్ రిలీజ్



డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం ఖుషి. ఇప్పటికే ఈ సినిమా మీద మంచి హైప్ ఏర్పడింది. ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే అంటూ ప్రేమికులందరినీ కట్టిపడేశారు మేకర్లు. ఇప్పుడు ఈ చిత్రం నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. ఆరాధ్య అంటూ సాగే ఈ పాట ఇప్పుడు ప్రేమికుల గీతంగా నిలిచిపోయేలా ఉంది. ఆరాధ్య అంటూ సాగే ఈ పాటను శివ నిర్వాణ తెలుగులో రాయగా.. తమిళంలో మదన్ కార్కీ సాహిత్యాన్ని అందించాడు. తెలుగు, తమిళంలో సిధ్ శ్రీరామ్, చిన్మయి ఆలపించారు. హిందీలో జుబిన్ నాటియల్, పలక్ ముచ్చల్.. కన్నడలో హరిచరణ్ శేషాద్రి, చిన్మయి.. మలయాళంలో కేఎస్ హరిశంకర్, శ్వేతా మోహన్ ఆలపించారు. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన బాణీ శ్రోతలకు వినసొంపుగా ఉంది. ఈ పాటలో సమంత, విజయ్ కెమిస్ట్రీ మరింతగా హైలెట్ అవుతోంది. మరీ ముఖ్యంగా ఈ పాటలో శివ నిర్వాణ కొరియోగ్రఫీ అందరినీ ఆకట్టుకుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రతీ అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ అంతా ఫిదా కానున్నారు. ఇప్పటికే 'నా రోజా నువ్వే' అనే పాట యూట్యూబ్‌లో వంద మిలియన్లకు చేరువలో ఉంది. ఇప్పుడు ఈ సెకండ్ సింగిల్ 'ఆరాధ్య'తో మరో సారి 'ఖుషి' సినిమా ట్రెండ్ అవ్వడం ఖాయం. చార్ట్ బస్టర్ లిస్ట్‌లో ఆరాధ్య పాట కూడా చేరనుంది. సెప్టెంబర్ 1న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతోన్నారు.

## 'నాయకుడు' కోసం చాలా రోజుల తర్వాత

# జానపద గీతం చేశా

**ఏఆర్ రెహమాన్**



తమిళంలో తాజాగా సంచలనం సృష్టించిన 'మామన్నన్' తెలుగు ప్రేక్షకుల ముందుకు 'నాయకుడు'గా రానుంది. ఇందులో ఉదయనిధి స్టాలిన్, వడివేలు, ఫహాద్ ఫాజిల్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలు పోషించారు. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా తెలుగు లో జులై 14న విడుదల అవుతోంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ఏఆర్ రెహమాన్ ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

'నాయకుడు' కథతో ఉదయనిధి స్టాలిన్ గారు నన్ను సంప్రదించారు. 'నాయకుడు' సినిమాకు సంగీతం అందించాలని అడిగారు. ఆ తర్వాత నేను కథ విన్నాను. నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. నాకు నచ్చిన కథల్లో ఇదొకటి. కథ విన్నాక... సినిమా చేస్తానని చెప్పాను. దర్శకుడు మారి సెల్వరాజ్ ఇంతకు ముందు తీసిన సినిమాలు పవర్‌ఫుల్‌గా ఉంటాయి. గత సినిమాలకు భిన్నంగా ఈ సినిమాను తీయాలనుకున్నారు. ఈ కథకు మరింత మాస్ అప్పీల్ ఇచ్చారు. సంగీతం ఎక్కువ మందికి చేరువ అయ్యేలా ఉండాలనుకున్నారు. ప్రయోగాలు, కొత్తగా అంటే... చాలా రోజుల తర్వాత నేను జానపద తరహాలో గీతాలు చేశా. మ్యూజిక్ రాయల్ గా ఉండాలనుకున్నా. షూటింగ్ స్టార్ట్ చేయడానికి నెల ముందు నా దగ్గరకు వచ్చారు. తొలుత ఒక పాట చాలు అన్నారు. నేనూ ఒక పాట ఇచ్చాను. మిగతా పాటలకు షూటింగ్ చేశాక... బాణీలు అందించాను. ప్రతి పాటకు ఒక అర్థం ఉంటుంది. జివ్వు జివ్వు అనే పాటకు నేను ఎంజాయ్ చేశాను (నవ్వుతు...) ఆ పాటకు ఫన్ టచ్ ఇవ్వాలని అనుకున్నా. సాంగ్ సిట్యువేషన్ మెచ్యూర్ గా ఉంటుంది. మాస్ అండ్ ఫన్ టచ్ కోసం అలా చేశా. ఉదయనిధి స్టాలిన్, మారి సెల్వరాజ్... ఇద్దరితో మొదటిసారి 'నాయకుడు' కోసం పని చేశా. ఈ కథ చాలా స్ఫూర్తివంతంగా ఉంటుంది. ఇదొక టఫ్ సబ్జెక్టు. బాగా డీల్ చేశారు. 'నాయకుడు'లో తండ్రీ కుమారుల మధ్య అనుబంధం ఉంటుంది. రాజకీయం ఉంటుంది. చాలా ఉంది. నేను 20 శాతమే ఎక్స్పెక్ట్ చేశా. కానీ, 80 పర్సెంట్ ఉంది. నేపథ్య సంగీతం బాగా వచ్చింది.



# ఆగస్టు 4న 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'



రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరో హీరోయిన్లుగా ఓ డిఫరెంట్ యాంగిల్ లవ్ స్టోరీగా 'కృష్ణ గాడు అంటే ఒక రేంజ్' సినిమా రూపొందుతోంది. సరికొత్త కథ, కథనంతో నేటితరం ఆడియన్స్ కోరుకునే అన్ని అంశాలు పొందుపరుస్తూ ఈ సినిమాను గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి బ్యానర్ పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎన్నో చిత్రాలకు దర్శకత్వ శాఖలో పని చేసిన రాజేష్ దొండపాటి ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న 'కృష్ణ గాడు అంటే ఒక రేంజ్' చిత్రాన్ని ఆగస్టు 4న విడుదల చేయబోతున్నట్లు తెలిపారు మేకర్స్. ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్స్ మొదలు పెట్టిన చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ తో ప్రేక్షకుల దృష్టిని లాగేశారు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన రెండు సాంగ్స్ కూడా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. దీంతో ఈ ఫీల్ గుడ్ ప్రేమ కథపై జనాల్లో క్రేజ్ ఏర్పడింది. కొత్త హీరో హీరోయిన్లను పరిచయం చేస్తూ వస్తున్న ఈ సినిమా యూత్ ఆడియన్స్ మెప్పు పొందుతుందని నమ్మకంగా ఉన్నారు మేకర్స్.

# 'ఘోస్ట్' నుండి బ్లాస్టింగ్ 'బిగ్ డాడీ' టీజర్ విడుదల



కరుణడ చక్రవర్తి డా శివరాజ్ కుమార్ తన తాజా చిత్రం, హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్ తో ప్యాన్ ఇండియా బరిలో దిగనున్నారు. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఘోస్ట్ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయనాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచే విధంగానే ఉండటం సినిమా ఏ స్థాయిలో తెరకెక్కిందో తెలియజేస్తోంది. మేకర్స్ ఘోస్ట్ నుండి బిగ్ డాడీ టీజర్ ను డా. శివరాజ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై 12 న విడుదల చేశారు. శివన్న తన టెర్రిఫిక్ స్క్రీన్ ప్రెజెన్స్ తో సూపర్ స్వాగ్ తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన పవర్ఫుల్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్ కి తగ్గ లైటింగ్ మూడ్ ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పనితనం ఆకట్టుకుంటుంది. బిగ్ డాడీ గా ఏకంగా వార్ టాంకర్ నే తెచ్చిన దర్శకుడు శ్రీని విజన్ ను మెచ్చుకోకుండా ఉండలేం. తను ఘోస్ట్ ను ఎంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నాడో ఈ టీజర్ చూస్తే అర్థమైపోతుంది. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఘోస్ట్ ను టెక్నికల్ గా టాప్ లెవెల్ లో నిర్మిస్తున్నారు.

# ఆగస్టు 18న 'మిస్టర్ ప్రెగ్నెంట్'



'బిగ్ బాస్' ఫేమ్ యంగ్ హీరో సయ్యద్ సోహైల్ రియాన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'మిస్టర్ ప్రెగ్నెంట్'. రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైక్ మూవీస్ బ్యానర్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ప్రెగ్నెంట్' మూవీ ఆగస్టు 18న విడుదలకు సిద్ధమవుతోంది. హీరో సోహైల్ 'మిస్టర్ ప్రెగ్నెంట్' చిత్రంలో ప్రెగ్నెంట్‌గా కనిపించనున్నాడు. తెలుగు తెరపై ఇదొక కొత్త తరహా ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. సినిమా ఔట్ పుట్ విషయంలో చిత్రబృందం సంతృప్తిగా ఉన్నారు. రిలీజ్ కు కూడా ఆగస్టు 18 మంచి డేట్ గా భావిస్తున్నారు. వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో 'మిస్టర్ ప్రెగ్నెంట్' సక్సెస్ సాధిస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# భన్సాలీ తో తమన్నా

మిల్కీవైట్ బ్యూటీ తమన్నా వేవ్స్ హిందీ పరిశ్రమ లోను విస్తరిస్తున్నాయి. ఓవైపు బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమాయణం వ్యవహారం పై చర్చ సాగుతుండగానే ప్రముఖ బాలీవుడ్ దర్శకులతో సినిమాల ను ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ముంబై మీడియా అందించిన సమాచారం మేరకు.. మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా తొందర్లోనే కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తో కలిసి పని చేసేందుకు ఆస్కారం ఉందని తెలిసింది. ఇటీవల తమన్నా జుహూ లోని దర్శకనిర్మాత భన్సాలీ కార్యాలయం వెలుపల కనిపించడంతో రకరకాల ఊహాగానాలు తెరపైకొచ్చాయి. ఆ ఇరువురి అరుదైన కలయిక గురించి పుకార్లకు ఇది దారితీసింది. ఈ కలయికలో సినిమా పై ఎటువంటి అధికారిక నిర్ధారణ లేదా తిరస్కరణ లేకపోవడంతో ఓ భారీ ప్రాజెక్ట్ కోసం ఆ ఇద్దరూ కలుస్తారని ఊహాగానాలు సాగుతున్నాయి. భన్సాలీ ప్రస్తుతం తన వెబ్ సిరీస్ హీరామాండి చిత్రీకరణను ముగించి ఆపై రణవీర్ సింగ్ తో 'బైజు బావ్రా' చిత్రీకరణకు వెళతారు. తదుపరి ప్రాజెక్ట్ గురించి భన్సాలీ ఇంకా ప్రకటించాల్సి ఉంటుంది. ఇక తమన్నా రెండు పడవల ప్రయాణం లో సక్సెసవుతుండడం ఆశ్చర్యపరుస్తోంది. ఓవైపు సౌత్ మరో వైపు హిందీ చలన చిత్రసీమల్లో వరుస అవకాశాలతో షాకిస్తోంది ఈ బ్యూటీ. తమన్నా సౌత్ లోను వరుస చిత్రాలతో బిజీ గా ఉంది. ఓవైపు మెగాస్టార్ చిరంజీవి సరసన భోళా శంకర్ లో నటించిన తమన్నా అటు తమిళంలో సూపర్ స్టార్ రజనీకాంత్ సరసన జైలర్ చిత్రం లో నటించింది. ఈ రెండు చిత్రాలు త్వరలో విడుదల కు సిద్ధమవుతుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంత లోనే కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీతో తమన్నా భేటీ పై ఆసక్తి మొదలైంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.